విలేకరులు కావలెను
తెలుగు రాష్ట్రాల్లో ప్రజా ఆదరణ
పొందుతున్న ప్రజా ముద్ర న్యూస్ ఛానల్
మరియు పత్రిక నందు పనిచేయుటకు అన్ని జిల్లాలు,
నియోజకవర్గాలు మరియు మండలాలు వారీగా రిపోర్టర్స్
(విలేకర్లు) కావలెను. ఆసక్తిగల వారు సంప్రదించండి
95738 00809

ప్రజా ముద్ర
తెలుగు డిజిటల్ దినపత్రిక
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం !
PRAJA MUDRA NEWS
Follow /

సంపుటి: 01 సంచిక: 321 సంపాదకులు కె. నరేష్ కుమార్ 22 బుధవారం జులై 2026 పేజీలు: 8 వెల: రూ. 3/-

# నిర్లక్ష్యం వహిస్తే సస్పెన్షనే!

## భూనిర్వాసిత రైతులకు వచ్చే వారంలోగా ఫ్లాట్లు ఇవ్వాలి

**హకీంపేట ఎడ్యుకేషనల్ హబ్‌లో నెలకు ఒకరోజు సైట్‌లోనే బస చేస్తా..**
**నేరుగా పనులను పర్యవేక్షిస్తా**
**సెప్టెంబర్ లోగా ఎత్తిపోతల భూసేకరణ పూర్తికావాలి**
**సీఎం రేవంత్ రెడ్డి**



**కొడంగల్ జులై 21:** హకీంపేటలో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణ పనుల్లో జాప్యాన్ని ఎట్టి పరిస్థితిలోనూ సహించేది లేదని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను తీవ్రంగా హెచ్చరించారు. విధుల్లో అలసత్వం వహించే అధికారులను సస్పెండ్ చేయడానికి కూడా వెనుకాడబోనని తేల్చిచెప్పారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌కు చేరుకున్న సీఎం, దుద్యాల మండలం హకీంపేటలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**పనుల్లో మందగమనంపై సీఎం ఆగ్రహం**

హకీంపేటలోని 248 ఎకరాల విశాలమైన స్థలంలో మెడికల్ కళాశాల, ఇంజినీరింగ్ కళాశాల, వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల మరియు 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్' నిర్మాణ పనులు జరుగుతున్నాయి. వీటి పురోగతిపై అధికారులను ఆరా తీసిన సీఎం, పనుల వేగంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..."హబ్‌లోని ప్రతి ప్రాజెక్టు నిర్మాణ పురోగతిపై అధికారులు నాకు ప్రతీ నెల నివేదిక సమర్పించాలి. ఇకపై ప్రతి నెలా నేనే స్వయంగా పనులను తనిఖీ చేస్తాను. అవసరమైతే నెలకు ఒకరోజు నిర్మ స్థలంలోనే (సైట్) బస చేసి పనుల వేగాన్ని పర్యవేక్షిస్తాను."

**రైతులకు వచ్చే వారంలోగా ఫ్లాట్ల కేటాయింపు**

ఈ విద్యా ప్రాజెక్టుల నిర్మాణం కోసం భూములు త్యాగం చేసిన రైతులకు అండగా ఉంటామని సీఎం హామీ ఇచ్చారు. భూములు కోల్పోయిన నిర్వాసిత రైతులకు వచ్చే వారంలోగానే ఫ్లాట్లను కేటాయించాలని అధికారులను ఆదేశించారు.

**ఎత్తిపోతల పనులకు వేగవంతమైన అడుగులు**

మక్తల్ - నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించి అదనపు పంపుల ఏర్పాటుకు కావలసిన అన్ని సివిల్ పనులకు తక్షణమే వర్క్ ఆర్డర్లు జారీ చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే, ఈ ప్రాజెక్టుకు

మిగతా 2లో



# హస్తినలో 'నీట్' మంటలు

**లోక్ కల్యాణ్ మార్గ్‌లో హైడ్రామా**
**3 గంటల పాటు ప్రధాని నివాస ముట్టడి**
**రోడ్డెక్కిన కాంగ్రెస్ అగ్రనేతలు..**
**రాహుల్, ప్రియాంక అరెస్ట్**
**చేతులకు తాళ్లతో నిరసన**
**'7, ఎల్‌కేఎం వద్ద భారీగా మోహరించిన ప్రత్యేక బలగాలు**
**విపక్ష నేతల అరెస్టుతో లాల్‌కిలా పరిసరాల్లో ఉద్రిక్తత**

**న్యూఢిల్లీ జులై 21:** నీట్ అక్రమాలపై నిరసన తెలుపుతున్న విద్యార్థులపై జరిగిన లాఠీఛార్జ్‌కు నిరసనగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంచలన నిర్ణయం తీసుకున్నాయి. ఢిల్లీలోని లోక్ కల్యాణ్ మార్గ్ 7,ఎల్‌కేఎంలోని ప్రధాని నరేంద్ర మోదీ నివాసం ఎదుట కాంగ్రెస్ అగ్రనేతలు మంగళవారం 'మెరుపు ధర్నా' చేపట్టారు. లాఠీఛార్జ్‌కు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మోదీ నివాస ముట్టడికి యత్నించడంతో ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

**అగ్రనేతలంతా రోడ్డుపైనే.. చేతులకు తాళ్లతో నిరసన!**

విద్యార్థులపై జరిగిన దౌర్జన్యాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు వినూత్నంగా చేతులకు తాళ్లు కట్టుకుని ధర్నాలో పాల్గొన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, కర్ణాటక డెప్యూటీ సీఎం డీకే శివకుమార్, కేరళ విపక్ష నేత వి.డి. సతీశన్, కేసీ వేణుగోపాల్, అఖిలేష్ యాదవ్ తదితరులు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. ప్రధాని మోదీ ఈ ఉదంతంపై మౌనం వీడే వరకు పోరాటం ఆపేది లేదని జైరామ్ రమేష్ స్పష్టం చేశారు. దాదాపు 3 గంటల పాటు కొనసాగిన ఈ ధర్నా అనంతరం,

మిగతా 2లో

# దౌత్య, వాణిజ్య సంబంధాల బలోపేతమే లక్ష్యం

**ఉత్తర మాసిడోనియాలో భారత రాష్ట్రపతి చారిత్రాత్మక పర్యటన**
**స్కోప్జేలో ద్రౌపది ముర్ముకు సైనిక లాంఛనాలతో ఘన స్వాగతం**
**భారత్-ఉత్తర మాసిడోనియా బంధంలో కొత్త మైలురాయి**
**తొలిసారిగా మాసిడోనియాలో పర్యటించిన భారత రాష్ట్రపతి**

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన తొలి అధికారిక పర్యటనలో భాగంగా ఉత్తర మాసిడోనియా రాజధాని స్కోప్జే చేరుకున్నారు. ఈ సందర్భంగా 'విల్లా వోడ్నో' వద్ద ఆ దేశ రాష్ట్రపతి గోర్డానా సిల్జనోవ్స్కా-డావ్కోవా భారత రాష్ట్రపతికి ఘనంగా స్వాగతం పలికారు.



2

# అమెరికాలో ఘోర ప్రమాదం

**పాతబస్తీ కుటుంబంలో తీవ్ర విషాదం!**
**కారు ప్రమాదంలో తల్లి, కుమార్తె, కుమారుడు అక్కడికక్కడే మృతి**
**సైంటిస్ట్, ఐదేళ్ల చిన్నారి పరిస్థితి విషమం..**
**కోమాలో చికిత్స**
**విహారయాత్రకు వెళ్లి వస్తుండగా విధి వంచన..**
**మృతదేహాలను రప్పించాలని తండ్రి వేడుకోలు**



హైదరాబాద్ (సైదాబాద్): సెలవుల నేపథ్యంలో ఎంతో సంతోషంగా విహారయాత్రకు బయలుదేరిన ఆ కుటుంబానికి అదే చివరి ప్రయాణం అవుతుందని ఊహించలేకపోయారు. అమెరికాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ పాతబస్తీకి చెందిన ఒకే కుటుంబంలోని ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు తీవ్రగాయాలతో కోమాలోకి వెళ్లారు. సైదాబాద్ వాణినగర్‌కు చెందిన షేక్ అబ్దుల్ నవీద్ 19 ఏళ్ల క్రితం ఉన్నత విద్య, ఉద్యోగ రీత్యా అమెరికాకు వెళ్లారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో

# నీటి లభ్యత ఉన్నా ప్రభుత్వ నిర్లక్ష్యం

**దేవాదుల మోటార్లు ఆన్ చేయకుంటే ప్రజాపోరాటం తప్పదు**

**10 మోటార్లు నడిపి 22 రిజర్వాయర్లు నింపాలి..**
**3.17 లక్షల ఎకరాల ఆయకట్టును ఎండబెట్టొద్దు**
**మంత్రులది ఒక మాట.. కలెక్టర్‌ది ఒక మాట..**
**నమ్మి, నాట్లు వేసిన రైతులు ఆగం**
**కాంగ్రెస్ తెచ్చింది ప్రకృతి కరువు కాదు.. అసమర్థ కరువు**
**బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం**



హైదరాబాద్ (తెలంగాణ భవన్) జులై 21: దేవాదుల ప్రాజెక్ట్ వద్ద తగినంత నీటి లభ్యత, మోటర్లు నడిపించే పూర్తి అవకాశం ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ లీడర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు మండిపడ్డారు. తక్షణమే దేవాదులలోని 10 మోటార్లను నిరంతరాయంగా నడిపించి, పరిధిలోని 22 రిజర్వాయర్లను నింపి 3.17 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వరంగల్, నల్లగొండ, కరీంనగర్ జిల్లాల రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో ప్రజాపోరాటానికి దిగుతామని హెచ్చరించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి

మిగతా 2లో

# న్యాయపోరాటం సరే.. కక్షసాధింపు వద్దు

**జీవనోపాధిని దెబ్బతీయడం పరిష్కారం కాదు**
**కార్యాలయాలకు ఫిర్యాదులతో పెను ముప్పు**
**భర్త ఉద్యోగం పోతే భార్యల భరణం పైనే ప్రతికూల ప్రభావం**
**వైవాహిక వివాదాలపై జస్టిస్ నాగరత్న, జస్టిస్ మహాదేవన్ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు**



2



# పోలీసుల లాఠీఛార్జ్

**బలవంతపు అరెస్టులు**
**నీట్ స్కామ్‌పై చెలరేగిన నిరసన జ్వాలలు**
**హైదరాబాద్‌లో విద్యార్థుల ఆందోళన!**
**ప్రెస్ క్లబ్, లోక్‌భవన్ వద్ద ఉద్రిక్తత**

2

# బొగత ఉగ్రరూపం.. ఉధృతంగా వాగులు!

**తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో భారీ వర్షాలు..**
**జలపాతం నీటి కొలనులోకి పర్యాటకులకు నో ఎంట్రీ**
**163వ జాతీయ రహదారిపై కొట్టుకుపోయిన అప్రోచ్ రోడ్డు..**
**25 గ్రామాలకు నిలిచిన రాకపోకలు**
**చెన్నూర్ సమీపంలో ఉప్పొంగిన వాగు..**
**ప్రాణాలకు తెగించి దాటుతున్న ప్రయాణికులు**



తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లోని గుట్టల్లో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ములుగు జిల్లా వాజేడు మండలంలోని ప్రసిద్ధ బొగత జలపాతం ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో ఉగ్రరూపం దాల్చింది.

2

# అమెరికాకు ఇజ్రాయెల్ హెచ్చరికలు

**పర్వతం కడుపులో ఇరాన్ 'రహస్య అణు కేంద్రం'**
**పికాక్స్ భూగర్భంలోకి వేల సంఖ్యలో సెంట్రిఫ్యూజ్‌ల తరలింపు**
**రహస్యంగా యురేనియం శుద్ధి చేస్తున్న ఇరాన్ పై మోసాద్ నివేదిక**
**ఆధారాలు సేకరించిన ఇజ్రాయెల్ మోసాద్**

2



## నిర్లక్ష్యం వహిస్తే సస్పెన్షనే!

సంబంధించిన భూసేకరణ ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సెప్టెంబర్ నాటికి భూసేకరణ అంతా పూర్తి కావాలని స్పష్టం చేశారు. అవసరమైతే ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గడువులోగా ప్రక్రియను ముగించాలని దిశానిర్దేశం చేశారు.

## 'నీట్' అక్రమాలపై ఆగ్రహజ్వాలలు

పోలీసులతో పాటు ప్రత్యేక బలగాలు రంగంలోకి దిగి కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకుని, ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించాయి.

**వారికే భయం వేస్తోంది: ప్రియాంక గాంధీ**

పోలీసులు తమను అదుపులోకి తీసుకున్న సమయంలో ప్రియాంక గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. "ఈ ప్రభుత్వం అత్యంత పిరికిది. మా నిరసనను చూసి వారే భయపడుతున్నారు. మాకేం భయం లేదు.. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు కోసం మా పోరాటం ఆగేది లేదు" అని వ్యాఖ్యానించారు. మరోవైపు ఎంపీ రణదీప్ సుర్జేవాలా మాట్లాడుతూ.. నీట్ పేపర్ లీకేజీతో నష్టపోయిన యువత తరఫున రాహుల్ గాంధీ నాయకత్వంలో సరికొత్త విప్లవ జ్వాల మొదలైందని, దీనిని ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు.

**రాహుల్ గాంధీ మాట తప్పారు: కేంద్రమంత్రి జితేంద్ర సింగ్**

ఈ ఆందోళనపై కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఘాటుగా స్పందించారు. "ప్రభుత్వ ప్రతినిధిగా నేను రాహుల్ గాంధీతో చర్చలు జరిపాను. పార్లమెంట్‌లో నీట్ అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశాను. దానికి మొదట అంగీకరించిన రాహుల్, కొద్దిసేపటికే తన డిమాండ్‌ను మారుస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పట్టుబట్టారు. ఇలా మాట మార్చడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం" అని విమర్శించారు.

## న్యాయపోరాటం సరే.. కక్షసాధింపు వద్దు

న్యూఢిల్లీ జులై 21: వైవాహిక వివాదాలు తలెత్తితే భార్యలు తమ భర్తలు పనిచేసే కంపెనీలు, కార్యాలయాలకు వెళ్లి ఫిర్యాదులు చేయడం ఒక ధోరణిగా మారడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇలాంటి చర్యల వల్ల భర్తలు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని, దానివల్ల చివరకు భార్యలకు లభించాల్సిన భరణం (మీఱఅత్వఖఴఅఎవ) తో పాటు కుటుంబ ఆర్థిక భద్రత కూడా దెబ్బతింటుందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. అసోంలో నమోదైన ఒక పరువునష్టం కేసును ఉత్తర్‌ప్రదేశ్‌కు బదిలీ చేయాలని కోరుతూ ఒక మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్. మహాదేవ్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా వైవాహిక వివాదాలలో ఇరుపక్షాలు పాటించాల్సిన చట్టబద్ధమైన హద్దులపై ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు చేసింది.

**ఉపాధి పోతే భరణం ఎలా ఇస్తారు?**

విచారణ సమయంలో జస్టిస్ బి.వి. నాగరత్న మాట్లాడుతూ.. "విడాకులు కోరడం అనేది ఒక న్యాయపరమైన ప్రక్రియ. కానీ భాగస్వామి జీవనోపాధిని దెబ్బతీసేలా ప్రవర్తించడం సరికాదు. ఒకవేళ భర్త ఉద్యోగమే పోతే, అతడు భార్యకు భరణం చెల్లించే సామర్థ్యాన్ని కూడా కోల్పోతాడనే విషయాన్ని గుర్తించాలి" అని పేర్కొన్నారు. ఈ కేసులో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో పనిచేస్తున్న తన భర్త సేవా నిబంధనలకు విరుద్ధంగా వ్యక్తిగత వ్యాపారం చేస్తున్నారని సదరు మహిళ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఆ ఫిర్యాదు వల్ల తన పరువు దెబ్బతిందని ఆరోపిస్తూ భర్త స్నేహితుడు మహిళపై పరువునష్టం దావా వేసినట్లు తెలిసింది.

**సమస్య పరిష్కారానికి మధ్యవర్తిత్వమే మార్గం**

ఇరువర్గాల వాదనలు విన్న సుప్రీంకోర్టు, ఈ వివాదాన్ని సామరస్యపూర్వకంగా ముగించేందుకు వీలుగా కేసును మధ్యవర్తిత్వ కేంద్రానికి బదిలీ చేసింది. పరస్పర ఆరోపణలను పక్కనపెట్టి ప్రశాంతమైన పరిష్కారం కోసం ప్రయత్నించాలని సూచించింది. కుటుంబ సంబంధిత వివాదాలలో కోపతాపాలతో ఒకరి జీవనోపాధిపై దెబ్బకొట్టే చర్యలను వీలైనంత వరకు నివారించాలని, శాంతియుత, చట్టబద్ధమైన మార్గాలకే ప్రాధాన్యమివ్వాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

## పోలీసుల లాఠీఛార్జ్..

హైదరాబాద్ (సోమాజిగూడ) జులై 21:దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపిన 'నీట్ ' కుంభకోణం సెగ ఇప్పుడు దేశ రాజధాని ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు పాకింది. నీట్ లీకేజీ వ్యవహారంలో 21 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన ఘటనపై దేశవ్యాప్తంగా ఆగ్రహజ్వాలలు వ్యక్తమవుతున్నాయి. ఢిల్లీలో నిరసన తెలుపుతున్న ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలపై పోలీసుల లాఠీఛార్జ్‌ను నిరసిస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్వయంగా రంగంలోకి దిగారు. ప్రధాని నరేంద్ర మోదీ నివాసం ఎదుట సుమారు మూడు గంటల పాటు ధర్నా నిర్వహించగా, పోలీసులు రాహుల్ గాంధీని అరెస్ట్ చేసి దీక్షను భగ్నం చేశారు.

**హైదరాబాద్‌లో ఉద్రిక్తత.. విద్యార్థి సంఘాల ధర్నా**

ఢిల్లీ ఘటనలు, నీట్ స్కామ్‌కు నిరసనగా హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ మరియు తెలంగాణ లోక్‌భవన్ వద్ద విద్యార్థులు, మద్దతుదారులు భారీగా తరలివచ్చారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని, 21 మంది విద్యార్థుల మరణాలకు ప్రధాని నరేంద్ర మోదీయే బాధ్యత వహించాలని విద్యార్థి సంఘాల నాయకులు బిగ్గరగా నినాదాలు చేశారు.

**పోలీసుల లాఠీఛార్జ్.. ఈడ్చుకెళ్లి అరెస్టులు**

రాజ్ భవన్/లోక్‌భవన్ ముట్టడికి యత్నించిన విద్యార్థులను పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. నిరసనకారులను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేసి, విద్యార్థులను రోడ్డుపై ఈడ్చుకెళ్తూ బలవంతంగా అరెస్ట్ చేశారు. అనంతరం పోలీసు వ్యాన్లలో ఎక్కించి సమీప పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ ఘటనతో సోమాజిగూడ, రాజ్ భవన్ పరిసర ప్రాంతాల్లో తీవ్ర కలకలం రేగింది.

## రిజిస్ట్రేషన్ శాఖ ప్రైవేటీకరణ లేదని సబ్ రిజిస్ట్రార్ స్పష్టం

తాడిపత్రి, రిజిస్ట్రేషన్ శాఖను లేదా ఏ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్నీ ప్రైవేటీకరించడం లేదని తాడిపత్రి ఇంచార్జ్ సబ్ రిజిస్ట్రార్ శివప్రసాద్ స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. జి.ఓ.ఎం.ఎస్. నెం. 396 ప్రకారం ప్రజలకు ఒకే చోట పారదర్శకంగా, సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సమయపాలన సేవలు అందించేందుకు పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాకు ఒకటి చొప్పున మొత్తం 26 రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన అన్ని చట్టబద్ధ అధికారాలు, పత్రాల పరిశీలన, నమోదు రికార్డుల నిర్వహణ తదితర విధులు యథావిధిగా సబ్ రిజిస్ట్రార్ మరియు రిజిస్ట్రేషన్ శాఖ ఆధీనంలోనే కొనసాగుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ డేటా లేదా ప్రజల ఆస్తుల వివరాలు ఏ ప్రైవేట్ సంస్థకు బదిలీ చేయబోవడం లేదని, డేటా భద్రతపై వ్యక్తమవుతున్న ఆందోళనలు పూర్తిగా నిరాధారమైనవని స్పష్టం చేశారు.

# బొగత ఉగ్రరూపం.. ఉధృతంగా వాగులు!

**ములుగు / మంచిర్యాల జులై 21:**తెలంగాణ – ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లోని గుట్టల్లో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ములుగు జిల్లా వాజేడు మండలంలోని ప్రసిద్ధ బొగత జలపాతం ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో ఉగ్రరూపం దాల్చింది.

పర్యాటకులకు నిరాశ.. కెమెరాలకే పరిమితం

జలపాతం ఉధృతి తీవ్రంగా ఉండటంతో పర్యాటకుల రక్షణార్థం ఫారెస్ట్ అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. పర్యాటకులను నీటి కొలనులోకి వెళ్లకుండా నిలిపివేశారు. తెలంగాణలోని సుదూర ప్రాంతాల నుంచి బొగత అందాలను చూడటానికి వచ్చిన పర్యాటకులు లోపలికి వెళ్లే అవకాశం లేకపోవడంతో నిరాశకు గురయ్యారు. కొలనులోకి దిగకుండా దూరం నుంచే జలపాతం ఉగ్రరూపాన్ని తిలకిస్తూ, సెల్ఫీలు, ఫోటోలు తీసుకుంటూ సంతోషపడ్డారు.

కొట్టుకుపోయిన అప్రోచ్ రోడ్డు.. రవాణా వ్యవస్థ స్తంభన

మరోవైపు భారీ వర్షాల కారణంగా వాజేడు మండలంలో అంతర్రాష్ట్ర రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. హైదరాబాద్ – భూపాలపట్నం 163వ జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం బయటపడింది. వాజేడు మండల పరిధిలోని చీకుపల్లి గ్రామం వద్ద పాత వంతెనను తొలగించి, నూతన వంతెన నిర్మాణం కోసం వేసిన తాత్కాలిక 'డైవర్షన్ అప్రోచ్ రోడ్డు' వరద ధాటికి కొట్టుకుపోయింది.

దీంతో వాజేడు మండల పరిధిలోని సుమారు 25 గ్రామాలకు రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది. అధికారులు అప్రోచ్ రోడ్డు మరమ్మతు పనులు చేపట్టినప్పటికీ, వరద ఉధృతి తగ్గకపోవడంతో ప్రయాణికులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

మంచిర్యాలలో ఉప్పొంగిన వాగు.. అధికారుల హెచ్చరికలు

మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలం అక్కేపల్లి గ్రామం సమీపంలోని వాగు వర్షపు నీటితో ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీనివల్ల అక్కేపల్లి – శివలింగాపూర్ గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఇది ప్రధాన రహదారి కావడంతో రోజువారీ ప్రయాణికులు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వరద తగ్గే వరకు వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని అధికారులు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో రెవెన్యూ, పోలీసు లేదా తెలంగాణ విపత్తు నిర్వహణ అధికారులను సంప్రదించాలని సూచించారు. అధికారులు హెచ్చరిస్తున్నప్పటికీ, కొందరు వాహనదారులు, స్థానికులు ప్రాణాలను పణంగా పెట్టి ఉధృతంగా పారుతున్న వాగును దాటేందుకు యత్నిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది.



## దౌత్య, వాణిజ్య సంబంధాల బలోపేతమే లక్ష్యం

**స్కోప్జే (ఉత్తర మాసిడోనియా) జులై 21:**భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన తొలి అధికారిక పర్యటనలో భాగంగా ఉత్తర మాసిడోనియా రాజధాని స్కోప్జే చేరుకున్నారు. ఈ సందర్భంగా 'విల్లా వోడ్నో' వద్ద ఆ దేశ రాష్ట్రపతి గోర్డానా సిల్జనోవ్స్కా–డావ్కోవా భారత రాష్ట్రపతికి ఘనంగా స్వాగతం పలికారు. సైనిక లాంఛనాలతో కూడిన అధికారిక గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం, ఇరు దేశాధినేతలు ద్వైపాక్షిక సంబంధాలపై ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.

**సమగ్ర భాగస్వామ్యం.. బహుముఖ పురోగతి**

ఈ భేటీలో భారత్–ఉత్తర మాసిడోనియా మధ్య ఆర్థిక, వాణిజ్య సంబంధాలను మరింత ఎత్తుకు తీసుకెళ్లడంపై ప్రధానంగా దృష్టి సారించారు. పెట్టుబడులు, విద్య, విజ్ఞాన–సాంకేతిక రంగాలు, సంస్కృతి మరియు సమాచార మార్పిడి వంటి పలు కీలక రంగాల్లో భాగస్వామ్యాన్ని మరింత బలపరుచుకోవాలని ఇరు దేశాలూ నిర్ణయించాయి. వీటికి తోడు, ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాలు, ప్రాంతీయ అంశాలు మరియు ఉమ్మడి ప్రయోజనాలతో కూడిన గ్లోబల్ సవాళ్లపై ఇరు నాయకులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

**బలమైన పునాదులపై స్నేహ బంధం**

రెండు దేశాల మధ్య ఉన్న సుదీర్ఘ స్నేహపూర్వక బంధం ప్రజాస్వామ్య విలువలు, పరస్పర గౌరవం మరియు నమ్మకం అనే బలమైన పునాదులపై నిర్మితమైందని ఇరు దేశాధినేతలు ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. రాబోయే రోజుల్లో ద్వైపాక్షిక సహకారాన్ని అన్ని రంగాలకూ విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ పర్యటనతో భారత్–ఉత్తర మాసిడోనియాల మధ్య దౌత్య, ఆర్థిక మరియు సాంస్కృతిక బంధాలకు కొత్త శక్తి చేకూరనుందని, భవిష్యత్ ఉమ్మడి ప్రణాళికలకు ఇది ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని దౌత్య వర్గాలు వెల్లడించాయి.

## అమెరికాకు ఇజ్రాయెల్ హెచ్చరికలు

జెరూసలేం/వాషింగ్టన్:పశ్చిమాసియాలో మళ్లీ అణు ప్రకంపనలు మొదలయ్యాయి. ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని అత్యంత రహస్యంగా, భద్రంగా ము ముందుకు తీసుకెళ్తోందని ఇజ్రాయెల్ నిఘా వర్గాలు సంచలన కథనాన్ని వెల్లడించాయి. యురేనియం శుద్ధి కోసం ఉపయోగించే వేలాది సెంట్రిఫ్యూజ్‌లను ఇరాన్ ఒక భద్రమైన భూగర్భ కేంద్రానికి తరలించిందని, ఈ మేరకు అమెరికా ఇంటెలిజెన్స్‌కు ఆధారాలు అందించామని తెలిపాయి.

**పికాక్స్ పర్వత గర్భంలో కొత్త అణు స్థావరం**

నతాంజ్ అణు కేంద్రానికి కాస్త దక్షిణంగా ఉన్న పికాక్స్ పర్వత ప్రాంతంలో భూమి లోపల ఇరాన్ ఒక కొత్త అత్యంత రక్షిత అణు కేంద్రాన్ని నిర్మించినట్లు తెలిసింది. గతేడాది ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా మధ్య చోటుచేసుకున్న తీవ్ర ఉద్రిక్తతలు మరియు దాడుల సమయంలో నతాంజ్, ఫోర్డో, ఇస్ఫహాన్ అణు కేంద్రాలు దెబ్బతిన్నాయి. ఈ అనుభవంతో భవిష్యత్తులో వైమానిక దాడులను తట్టుకునేందుకు వీలుగా కీలక అణు పరికరాలు మరియు సెంట్రిఫ్యూజ్‌లను ఈ పికాక్స్ భూగర్భ కేంద్రానికి ఇరాన్ సురక్షితంగా తరలించినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

**వాయు రూపంలో యురేనియం.. అణ్వాయుధంగా మారేనా?**

ప్రస్తుతం ఇరాన్ తన అణు కేంద్రాల్లో యురేనియాన్ని 'యురేనియం హెక్సాఫ్లోరైడ్' రూపంలోకి మార్చి, సెంట్రిఫ్యూజ్‌ల ద్వారా శుద్ధి చేస్తోందని సమాచారం. ఇది ప్రస్తుతం వాయు రూపంలో ఉందనీ, దీనిని అణ్వాయుధంగా మార్చాలంటే కఠినమైన సాంకేతికతతో 'లోహ రూపంలోకి' మార్చాల్సి ఉంటుందని అణు రసాయన నిపుణులు వెల్లడించారు. ఇరాన్ వద్ద ప్రస్తుతం అలాంటి అధునాతన మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయా లేదా అనే దానిపై అంతర్జాతీయ వేదికలపై ఇంకా స్పష్టత లేదు.

**ప్రపంచ దేశాల్లో మళ్లీ ఆందోళన**

ఇజ్రాయెల్ చేసిన ఈ ఆరోపణలపై ఇరాన్ ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అలాగే ఈ సమాచారాన్ని స్వతంత్ర అంతర్జాతీయ సంస్థలు ఇంకా ధృవీకరించాల్సి ఉంది. ఏది ఏమైనప్పటికీ, అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ తో పాటు ప్రపంచ దేశాలు ఇరాన్ అణు కదలికలపై నిశిత నిఘా ఉంచాయి.

## అమెరికాలో ఘోర ప్రమాదం

సైంటిస్టుగా పనిచేస్తున్న ఆయన, వేసవి సెలవుల సందర్భంగా కుటుంబంతో కలిసి సాల్ట్ లేక్ సిటీకి విహారయాత్రకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో శాన్‌ఫ్రాన్సిస్కో సమీపంలో ప్రయాణిస్తుండగా వీరి కారును ఎదురుగా వస్తున్న మరో వాహనం తీవ్రంగా ఢీకొట్టింది.

**ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి**

ఈ ఘోర ప్రమాదంలో షేక్ అబ్దుల్ నవీద్ భార్య నజేయా సల్మా (45), కుమార్తె నేహా నహీం షేక్ (19), కుమారుడు ఉమర్ షేక్ (14) తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. కారు నడుపుతున్న సైంటిస్ట్ షేక్ అబ్దుల్ నవీద్, ఆయన ఐదేళ్ల చిన్న కుమార్తె ఖదీజా తీవ్రగాయాలతో ఆసుపత్రి పాలయ్యారు. ప్రస్తుతం వీరిద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని, ఐసియులో కోమాలో చికిత్స పొందుతున్నారని వైద్యులు తెలిపారు.

**సైదాబాద్‌లో అలుముకున్న తీవ్ర శోకసంద్రం**

ఈ దారుణ ఉదంతం తెలుసుకున్న సైదాబాద్ వాణినగర్‌లోని నవీద్ స్వగ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. నవీద్ తండ్రి షేక్ అబ్దుల్ సయీద్ కన్నీరుమున్నీరవుతూ తమ ఆవేదనను వ్యక్తపరిచారు. "నా కుమారుడు హైదరాబాద్‌లోని రెడ్డి ల్యాబ్స్, జీవీకేలలో పనిచేసి, బోస్టన్ యూనివర్సిటీలో పీహెచ్‌డీ పూర్తి చేశాడు. ప్రస్తుతం శాన్‌ఫ్రాన్సిస్కోలో సైంటిస్టుగా స్థిరపడ్డాడు. విహారయాత్ర ముగించుకుని వస్తుండగా ఈ దారుణం జరిగింది. కోడలు, మనవడు, మనవరాలు మమ్మల్ని వదిలి వెళ్లారు. కొడుకు, చిన్న మనవరాలు కోమాలో ఉన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మాకు అత్యవసర వీసా ఇప్పిస్తే అమెరికా వెళ్లి మా అబ్బాయిని చూసుకుంటాం. మృతదేహాలను స్వదేశానికి రప్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహాయం అందించాలి."

--- షేక్ అబ్దుల్ సయీద్ (నవీద్ తండ్రి)

మృతదేహాలను స్వదేశానికి తరలించడంతో పాటు, బాధిత కుటుంబానికి అత్యవసర వీసా సదుపాయం కల్పించేందుకు విదేశాంగ శాఖ తక్షణమే చొరవ చూపాలని స్థానికులు, బంధువులు కోరుతున్నారు.

## నేడే ఖాతాల్లోకి 'తల్లికి వందనం'

అమరావతి జులై 21: ఆంధ్రప్రదేశ్‌లోని పాఠశాల విద్యార్థుల తల్లులకు కూటమి ప్రభుత్వం గుడ్‌న్యూస్ అందించింది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'తల్లికి వందనం' పథకం నగదు జమ ప్రక్రియ నేటి నుంచి ప్రారంభం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా 64 లక్షల మందికి పైగా విద్యార్థుల తల్లుల ఖాతాలలో రూ. 13,000 చొప్పున ప్రభుత్వం నేరుగా జమ చేయనుంది. (ఈ పథకం కింద ప్రతి అర్హ విద్యార్థికి కేటాయించిన రూ. 15,000లలో రూ. 13,000 తల్లుల ఖాతాలో పడగా, మిగిలిన రూ. 2,000లను పాఠశాల నిర్వహణ, మౌలిక వసతుల కోసం మినహాయించారు).

**సైబర్ నేరగాళ్ల బారిన పడొద్దు: పోలీసుల తీవ్ర హెచ్చరిక**

ఖాతాల్లోకి నగదు జమయ్యే తరుణంలో సైబర్ ముఠాలు విజృంభించే అవకాశం ఉందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ పోలీసులు మరియు అధికారులు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.

నకిలీ లింకులను నమ్మవద్దు: "మీ ఖాతాలో డబ్బులు పడలేదు, ఈ లింక్ క్లిక్ చేసి అప్‌డేట్ చేసుకోండి" లేదా "కేవైసీ పూర్తి చేయండి" అంటూ మొబైల్ ఫోన్లకు వచ్చే అనుమానాస్పద మెసేజ్‌లను, లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు.

రహస్యాల బహిర్గతం వద్దు: మీ బ్యాంక్ ఖాతా సంఖ్య, ఏటీఎం పిన్ , ఆధార్ నంబర్, ఓటీపీవంటి వ్యక్తిగత, ఆర్థిక వివరాలను ఫోన్ కాల్స్ ద్వారా గానీ, సోషల్ మీడియా ద్వారా గానీ ఎవరికీ షేర్ చేయకూడదని స్పష్టం చేశారు. ఏదైనా సమస్య లేదా అనుమానం ఉంటే నేరుగా మీ గ్రామ/వార్డు సచివాలయాన్ని గానీ, మీ బ్యాంక్ శాఖను గానీ సంప్రదించాలని, ఒకవేళ సైబర్ మోసానికి గురైతే తక్షణమే 1930 సైబర్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని పోలీసులు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో 'తల్లికి వందనం' పథకానికి సంబంధించి ప్రభుత్వం నిధుల కేటాయింపు మరియు విడుదలకు సంబంధించిన తాజా సమాచారాన్ని ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి ఈ వీడియో ఉపయోగపడుతుంది.

## నీటి లభ్యత ఉన్నా ప్రభుత్వ నిర్లక్ష్యం..

రవీందర్‌రావు, మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, లక్ష్మారెడ్డి, తాటికొండ రాజయ్య, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, అరూరి రమేశ్, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, రేగా కాంతారావులతో కలిసి హరీశ్‌రావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

**మంత్రులు వస్తే ఏడు.. లేకపోతే మూడే మోటార్లా?**

సమ్మక్క బ్యారేజీలో 3 టీఎంసీల నీటి నిల్వ ఉండటంతో పాటు 22 వేల క్యూసెక్కుల వరద వస్తున్నా ప్రభుత్వం మోటార్లను పూర్తిస్థాయిలో ఎందుకు ఆన్ చేయడం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. "మంత్రులు ప్రాజెక్టు వద్దకు వెళ్లినప్పుడు ఏడు మోటార్లు తిప్పి, వారు వెళ్లిపోయాక మూడు మోటార్లు మాత్రమే నడుపుతున్నారు. ప్రపంచమంతా ఒక్కో నీటిబొట్టును ఒడిసిపట్టుకుంటుంటే, ఈ ప్రభుత్వం మాత్రం దేవాదుల నుంచి 105 టీఎంసీల నీటిని దిగువకు వదిలేసింది. కాళేశ్వరంలో నీళ్లు ఎత్తమంటే ఎన్డీఎస్ఏ నెపంతో డ్రామాలు ఆడారు.. మరి దేవాదుల వద్ద ఏ అడ్డంకి ఉందని 10 మోటార్లు నడపడం లేదు? చంద్రబాబుకు నీళ్లు వదిలేయడమా, తెలంగాణ రైతులకు నీళ్లందించడమా.. మీ అసలు ఆలోచన ఏమిటి?" అని నిలదీశారు.

**మంత్రుల మాటలు నమ్మి రైతులు ఆగం!**

ఈ నెల 12న తాము నిలదీశాకే మంత్రులు ఉత్తమ్, భట్టి, పొంగులేటి హెలికాప్టర్‌లో దేవాదులకు వెళ్లి హడావుడి చేశారని విమర్శించారు. దేవాదుల కింద ఉన్న 22 రిజర్వాయర్లను నింపి 38 టీఎంసీల నీటిని ఎత్తుతామని, 3 లక్షల ఎకరాలకు నీళ్లిస్తామని మంత్రులు సీరియస్‌గా మాట్లాడారని గుర్తుచేశారు. కానీ, తీరా ఇప్పుడు వరంగల్ కలెక్టర్ అఖిలపక్ష సమావేశం పెట్టి "నీళ్లు ఇవ్వలేం.. రైతులు నాట్లు వేసుకోవద్దు" అని చెప్పడం ఏంటని ప్రశ్నించారు. మంత్రులది ఒక మాట, కలెక్టర్‌ది మరొక మాటనా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రుల మాటలు నమ్మి నార్లు పోసి, నాట్లు వేసుకున్న రైతులు ఇప్పుడు తీవ్రంగా నష్టపోతున్నారని, తప్పుడు ప్రకటనలు చేసి రైతులను మోసం చేసినందుకు మంత్రులు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**ఇది కాంగ్రెస్ తెచ్చిన 'అసమర్థ కరువు'**

రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్నది ఎల్–నినోనో, ప్రకృతి తెచ్చిన కరువు కాదని.. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనం వల్ల వచ్చిన 'అసమర్థ కరువు' అని ధ్వజమెత్తారు. ఎల్–నినో వస్తుందని వాతావరణ శాఖ ముందే హెచ్చరించినా ప్రభుత్వం నిద్రపోతోందన్నారు. నిరుడు రూ. 8 కోట్ల విద్యుత్ బిల్లులు చెల్లించకుండా 50 రోజులు ఆలస్యం చేయడం వల్ల రూ. 700 నుంచి రూ. 800 కోట్ల విలువైన పంటలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. హయాంలో సమ్మక్క బ్యారేజీ పూర్తి చేసి 3.17 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చేలా దేవాదుల 3 ఫేజ్‌లను సిద్ధం చేశామని తెలిపారు. కేసీఆర్ నీళ్ల కోసం యుద్ధం చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నీళ్లపై యుద్ధం చేస్తూ వరంగల్ జిల్లాను కరువు కోరల్లోకి నెడుతోందని మండిపడ్డారు. తమ ప్రెస్ మీట్ ఉందని తెలిసి ఈ ఉదయమే మరో రెండు మోటార్లు ఆన్ చేశారని, ప్రభుత్వం ఇప్పటికైనా తిట్ల మీద ఉన్న ధ్యాస నీళ్లు ఎత్తడంపై పెట్టాలని హితవు పలికారు.

# కోరుట్ల ఆర్టీసీ బస్సు చోరీ కలకలం..

## చాకచక్యంగా నిందితుడిని

## అదుపులోకి తీసుకున్న పోలీసులు

**జగిత్యాల జిల్లా, కోరుట్ల, జూలై 21(ప్రజా ముద్ర న్యూస్) :** కోరుట్ల ఆర్టీసీ బస్టాండ్‌లో నిలిపి ఉంచిన ఆర్టీసీ బస్సును గుర్తుతెలియని వ్యక్తి అపహరించిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సమాచారం అందుకున్న ఆర్టీసీ అధికారులు వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు అప్రమత్తమై వేగంగా చర్యలు చేపట్టారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, కోరుట్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును గుర్తుతెలియని వ్యక్తి బస్టాండ్ నుంచి తీసుకెళ్లి నిజామాబాద్ వైపు ప్రయాణిస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు గుర్తించారు. దీంతో కోరుట్ల, మెట్‌పల్లి పోలీసు బృందాలు వెంటనే బస్సును వెంబడించాయి.పోలీసుల అప్రమత్తతతో ఇబ్రహీంపట్నం మండలంలోని గండి హనుమాన్ దేవాలయం సమీపంలో బస్సును అడ్డుకుని స్వాధీనం చేసుకున్నారు. బస్సును తీసుకెళ్లిన నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టినట్లు సమాచారం.ఈ ఘటనపై కేసు నమోదు చేసి, నిందితుడు బస్సును ఎందుకు తీసుకెళ్లాడు, దీనికి సంబంధించిన పూర్తి వివరాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ సంఘటనతో కొంతసేపు ఆర్టీసీ అధికారులు, ప్రయాణికుల్లో ఆందోళన నెలకొంది.నిందితుడి ఉద్దేశం ఏమిటి? బస్సు ఎలా తీసుకెళ్లగలిగాడు? పూర్తి వివరాలు పోలీసుల విచారణ అనంతరం వెల్లడికానున్నాయి.






# గోండ్‌గూడ వాగుపై వంతెన నిర్మాణానికి కృషి చేస్తా!

## – డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా, కెరమెరి, జూలై 21(ప్రజా ముద్ర న్యూస్)** :లి కెరమెరి మండలం బాబెఝరి గ్రామపంచాయతీ పరిధిలోని గోండ్‌గూడా వాగుపై వంతెన నిర్మాణం జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అన్నారు.సోమవారం స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు గోండ్‌గూడా వాగును కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులతో కలిసి సుగుణక్క పరిశీలించారు. వర్షాకాలంలో వాగు ఉద్ధృతంగా ప్రవహించడం వల్ల గోండ్‌గూడా గ్రామ ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. అత్యవసర సమయాల్లో విద్యార్థులు, రైతులు, గర్భిణీలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి గోండ్‌గూడా వాగుపై శాశ్వత వంతెన నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరా ఫెల్లోషిప్ జిల్లా కోఆర్డినేటర్ కోవ ఇందిర,కాంగ్రెస్ పార్టీ నాయకులు సుజాయిద్ ఖాన్,పెందోర్ రాజేశ్వర్, సాదిక్ దేస్ముక్, దండుగుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.





# కొయ--గోండి గిరిజన భాషా దినోత్సవం ఘనంగా నిర్వహణ

**ఉట్నూర్, జూలై 21(ప్రజా ముద్ర న్యూస్) :** ఉట్నూర్ ఐటీడీఏ పరిధిలోని కేబీ కాంప్లెక్స్ పీఎంఆర్సీలో కొయ--గోండి గిరిజన భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు వెడ్మ భోజ్జు పటేల్ ముఖ్య అతిథిగా విచ్చేసి, గిరిజన భాషలు, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మన మాతృభాష -- మన గౌరవం.. గిరిజన భాషల పరిరక్షణే మన సంస్కృతి పరిరక్షణకు బలమైన పునాది అని వెడ్మ భోజ్జు పటేల్ కొనియాడారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మందా మకరందు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గిరిజన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మేధావులు, గిరిజన సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొయ--గోండి భాషల పరిరక్షణకు తమ సంఘీభావాన్ని తెలియజేశారు.








# నిరుద్యోగ యువతకు భరోసా ఆర్సెటి శిక్షణ

## నాబార్డ్ డిడిఎం ప్రవీణ్ కుమార్,

## ఎల్డీఎం చంద్రశేఖర్



**నస్రుల్లాబాద్, జూలై 21(ప్రజా ముద్ర న్యూస్) :** మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ అర్సెటి ఆధ్వర్యంలో మగ్గం వర్క్ రెండవ బ్యాచ్ ఘనంగా ప్రారంభం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాబార్డ్ డీడీఎం ప్రవీణ్ కుమార్ ఎల్డిఎం చంద్రశేఖర్ హాజరయ్యారు. నాబార్డ్ డీడీఎం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ఆర్సెటి సంస్థ నిరుద్యోగుల పాలిట వరమని అన్నారు. ఎల్డియం చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతీ



యువకులకు ఆర్సేటి శిక్షణ పలుకుల్లో శిక్షణనిస్తూ భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ అమర్ సింగ్, డిఎస్టి సత్య సూర్యమని, అధ్యాపకులు సూర్యతేజ, జీవన్ నాయక్, సంస్థ ప్రతినిధులు సార్తిక, శ్రీకాంత్, శిక్షణార్థులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ లో చేరిన బీఆర్ఎస్ నేతలు..

**కోరుట్ల, జూలై 21(ప్రజా ముద్ర న్యూస్) :** కోరుట్ల నియోజకవర్గానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నేతలు తెలంగాణ



రక్షణ సేన (టీఆర్ఎస్)లో చేరారు. కోరుట్ల మండలం యూసఫ్ నగర్ గ్రామానికి చెందిన గొల్లపల్లి విజయ గారు బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి తెలంగాణ రక్షణ సేన నాయకులు డాక్టర్ రఘు ఆధ్వర్యంలో ఆ పార్టీలో చేరారు. దాదాపు 40 మందితో కలిసి టీఆర్ఎస్ లో చేరగా వారికి డాక్టర్ రఘు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో డాక్టర్ రఘు వెంట చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, లింగంపల్లి సంజీవ్, ప్రణీత్, శేఖర్ తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# బైకు సీటు కింద నుండి లక్ష అపహరించిన దుండగుడు

## కోరుట్లలో మళ్లీ దొంగతనం

## భయాందోళన చెందుతున్న పట్టణ ప్రజలు

**జగిత్యాల జిల్లా, కోరుట్ల, జూలై 21(ప్రజా ముద్ర న్యూస్) :** కోరుట్ల పట్టణంలో ఈ నెల 17న వృద్ధురాలికి పెన్షన్ ఇప్పిస్తానని నమ్మించి ఆమె మెడలోని బంగారు గొలుసు అపహరించిన కేసు మరవకముందే మంగళవారం మరో దొంగతనం జరగడం పట్టణ ప్రజల్లో ఆందోళన కలిగిస్తుంది. వివరాల్లోకి వెళితే.. మంగళవారం మేడిపల్లి మండలం ధమ్మన్నపేట గ్రామానికి చెందిన రాజం, కోరుట్ల పట్టణంలోని యూనియన్ బ్యాంక్ లో ఒక లక్ష రూపాయలు నగదు విత్ డ్రా చేసుకొని తన స్కూటీలో సీటు కింద ఉంచాడు. అనంతరం కోరుట్ల బస్టాండ్



సమీపంలోని ఓ హోటల్లో టీ తాగడానికి వెళ్లగా ముందు నుండి గమనించిన ఓ దొంగ చాకు చక్యంగా స్కూటీ సీటును లేపి నగదు ఎత్తుకెళ్లాడు. కాగా వృద్ధులు, రైతులు బ్యాంకుల నుండి నగదు తీసుకుని వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు పలువురు హెచ్చరిస్తున్నప్పటికీ ఇలాంటి ఘటనలు జరగడం పోలీసులకు సవాల్ గా మారింది. దొంగతనాలు జరుగుతున్నాయని గస్తీ మరింత పెంచి దొంగతనాలను అరికట్టాలని ఆందోళన చెందుతున్న ప్రజలు జాగ్రత్తలు మాత్రం పాటించడం లేదని పోలీసులు ఆరోపిస్తున్నారు.

# ఎమ్మెల్యే భోజ్జు ఆధ్వర్యంలో ఘనంగా ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ జన్మదిన వేడుకలు

### కాంగ్రెస్ శ్రేణులతో కలిసి

### కేక్ కట్ చేసిన డీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్యే భోజ్జు

**ఉట్నూర్, జూలై 21(ప్రజా ముద్ర న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే 84వ జన్మదిన వేడుకలు ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు కేక్ తినిపించుకున్నారు. వెడ్మ భోజ్జు మాట్లాడుతూ.. నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ తరుపున జాతీయ అధ్యక్షుడు ఖర్గే పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు జీవిత కాలం కష్టపడుతూ, పార్లమెంట్ లో ప్రతిపక్ష నాయకుడిగా ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను ఎప్పటికీ అప్పుడు సమస్యలు లేవనెత్తుతూ ప్రజల పక్షాన పోరాడుతున్న నాయకుడు ఖర్గే గారని, వారు జన్మదిన సందర్భంగా వారికి ఆయురారోగ్యాలతో ఉండాలని మనసారా కోరుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు దేశంలో రాహుల్ గాంధీ ప్రధాని చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా,మండల నాయకులు,



# కాంగ్రెస్ ధర్నా భగ్నం.. పోలీసుల అదుపులో రాహుల్ గాంధీ

**ఢిల్లీ, జూలై 21(ప్రజా ముద్ర న్యూస్) :** లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నీట్ పేపర్ లీక్‌ను నిరసిస్తూ సోమవారం సీజేపీ ఆధ్వర్యంలో జరిగిన చలో పార్లమెంట్ కార్యక్రమంలో హింసాత్మకంగా మారడంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రధాని మోదీ ఇంటి ముందు ధర్నాకు దిగారు. దీంతో పోలీసులు రాహుల్ గాంధీని అదుపులోకి తీసుకున్నారు.నీట్ పేపర్ లీక్ అంశంపై దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన ఉద్రిక్తతకు దారితీసింది. సోమవారం కాక్రోజ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఛలో పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జ్ చేశారంటూ ఆరోపిస్తూ, మంగళవారం కాంగ్రెస్ అగ్రనేతలు ప్రధాని నరేంద్ర మోదీ నివాసం సమీపంలో ధర్నాకు దిగారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఎంపీ ప్రియాంకా గాంధీతో పాటు పలువురు నేతలు నిరసనలో పాల్గొన్నారు. కొద్దిసేపటి తర్వాత కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ అక్కడికి చేరుకుని కాంగ్రెస్ నాయకులతో చర్చలు జరిపారు.ఈ సందర్భంగా తమ ఐదు డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తేనే నిరసన విరమిస్తామని రాహుల్ గాంధీ స్పష్టం చేసినట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. అనంతరం జితేంద్ర సింగ్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. తదుపరి పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు నిరసన ప్రాంతానికి చేరుకుని ధర్నాను విరమింపజేసే చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిరసనలో పాల్గొన్న పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను కూడా అక్కడి నుంచి తరలించారు.



# సర్ (ఎస్ ఐ ఆర్)పై సమీక్ష సమావేశం కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

**నిజామాబాద్ జిల్లా, జూలై 21(ప్రజా ముద్ర న్యూస్) :**కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్ (ఎస్ ఐ ఆర్)పై సమీక్ష సమావేశం కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, బీఎల్ఏలు, కార్పొరేటర్లతో సమావేశమై సర్‌పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మేయర్ ఉమారాణి, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి, బొబ్బిలి రామకృష్ణ, కార్పొరేషన్ చైర్మన్లు శేఖర్ గౌడ్, కేశ వేణు, తాహేర్బిన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని, ప్రతి ఒక్కరూ తమ ఓటును కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. సర్ ప్రక్రియపై ప్రజల్లో అపోహలు తొలగిస్తూ, ముఖ్యంగా పేద ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. బూత్ లెవల్ ఏజెంట్లు (బి ఎల్ ఏ లు) అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రతి ఓటరు వివరాలను పరిశీలిస్తూ ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పనిచేయాలని ఆయన సూచించారు. నగర కార్పొరేటర్లు సమన్వయంతో పని చేసి, పార్టీ బలోపేతంతో పాటు ఓటర్లకు అవసరమైన సహాయం అందించాలని కోరారు. అదేవిధంగా సెక్యులర్ ఓట్ల పరిరక్షణ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు అందరూ ఐక్యంగా పనిచేయాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.







# ఐటీఐ-ఏటీసీ విద్యార్థులు ప్రైవేట్ రంగంలో అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్

**ఉట్నూర్, జూలై 21(ప్రజా ముద్ర న్యూస్) :** ఐటీఐ-ఏటీసీలో శిక్షణ పూర్తి చేసి వివిధ ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగాలకే పరిమితం కాకుండా ప్రైవేట్ రంగంలో విస్తృత అవకాశాలు, మెరుగైన వేతనాలు, అనుభవంతో మరింత ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. చిన్న వయసులోనే ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించడం గొప్ప విషయమని పేర్కొంటూ, లక్ష్యం స్పష్టంగా ఉంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. ఎలా వెళ్లామన్నది కాదు, లక్ష్యాన్ని చేరుకోవడమే ముఖ్యమని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన లెక్చరర్లను అభినందించిన ఎమ్మెల్యే తల్లిదండ్రులే తొలి దైవం, గురువులు రెండో దైవమని గుర్తుంచుకొని వారికి అండగా నిలవాలని సూచించారు. ఆత్మవిశ్వాసం, కృషి, ధైర్యం ఉంటే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని, తమలాంటి ప్రజాప్రతినిధుల ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.






# మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఖర్గే జన్మదిన వేడుకలు

జన్నారం, జూలై 21(ప్రజా ముద్ర న్యూస్) :అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే 84వ జన్మదిన వేడుకలను మంచిర్యాల జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజ్మీరా నందు నాయక్ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, ఎన్ ఎస్ యూ ఐ



నాయకులు సోహెల్ షా, కాంగ్రెస్ నాయకులు దాసరి గణేష్, బాదావత్ సుధాకర్ నాయక్, రేగుంట ప్రదీప్, గుగ్లావత్ రవి నాయక్, దాముఖ కరుణాకర్, మామిడిపల్లి ఇందయ్య, షహీన్ ఫాతిమా, దుమల్ల ప్రవీణ్, షాకీర్ అలీ, వేముల నాగేష్, కామెరా శివాజీ, ఈర్నాల గంగన్న, ఏజాజ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# గంగపుత్రుల అస్తిత్వ పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమిద్దాం!

### గంగపుత్ర చైతన్య సమితి పిలుపు..

**హైదరాబాద్, జూలై 21(ప్రజా ముద్ర న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో సాంప్రదాయ మత్స్యకారులైన గంగపుత్రుల కులవృత్తిని, సొసైటీలను మరియు బిసి-ఎ (బీసీ-ఏ) రిజర్వేషన్లను కాపాడుకోవడానికి ప్రతీ ఒక్క గంగపుత్రుడు ఐక్యంగా




ఉద్యమించాలని గంగపుత్ర చైతన్య సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర తీవ్ర స్థాయిలో పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మత్స్యకార కులవృత్తిని, సొసైటీలను కబ్జా చేసేందుకు మరియు మత్స్యశాఖపై రాజకీయ బలంతో ఆధిపత్యం సాధించేందుకు జరుగుతున్న కుట్రలను తక్షణమే అడ్డుకోకపోతే, దశాబ్దాలుగా ప్రాణాలకు తెగించి కాపాడుకుంటున్న గంగపుత్రుల అస్తిత్వానికే మరణశాసనం అవుతుందని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మత్స్యశాఖ ఫెడరేషన్ బాధ్యతలను ఖచ్చితంగా సాంప్రదాయ మత్స్యకారులైన గంగపుత్రులకే కేటాయించాలి. సాంప్రదాయ కులవృత్తిలోకి ఇతర వర్గాల చొరబాటును అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం వెంటనే ప్రత్యేక 'రక్షణ చట్టం' తీసుకురావాలన్నారు. గంగపుత్రుల హక్కు అయిన బీసీ-ఏ రిజర్వేషన్లలోకి ఇతరులను చేర్చే ప్రయత్నాలను తక్షణమే విరమించుకోవాలన్నారు. "ఈ పోరాటం ఏ ఒక్క రాష్ట్ర సంఘానికో లేదా కొందరు నాయకులకో సంబంధించినది కాదని, గ్రామీణ ప్రాంతాల్లో కులవృత్తిపై ఆధారపడిన వారి నుండి ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, వ్యాపారులు, మేధావులు, విద్యావంతులు, విద్యార్థులు, లాయర్లు, డాక్టర్లు, నటుల వరకు ప్రతీ ఒక్క గంగపుత్రుని భవిష్యత్తు మరియు అస్తిత్వానికి సంబంధించిన అంశమని అన్నారు. 'ఇప్పుడు స్పందించకపోతే మన అసమర్థతతోనే మన హక్కులను కోల్పోతాం' అని తెలిపారు. ప్రతి ఒక్క గంగపుత్రుడు తమ హక్కుల పోరాటానికి సిద్ధం కావాలని శంకర్ గంగపుత్ర విజ్ఞప్తి చేసారు.

# మాజీ మంత్రి దంపతులకు వైసీపీ శ్రేణుల ఘన సన్మానం

గోరంట్ల, : మండలం లోని మలసముద్రం పంచాయితీ కోరేవాండ్లపల్లి, తదితర గ్రామాల్లో మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ తో పాటు చరణ్ రెడ్డి లు పర్యటించారు, ఈ సందర్భంగా కోరేవాండ్లపల్లి వైసిపి నాయకుడు ఆనంద్ యాదవ్ ఆహ్వానం మేరకు ప్రత్యేక విందులో పాల్గొన్న మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ దంపతులు పాల్గొన్నారు, గోరంట్ల మండల వైసీపీ నాయకులుతో పపాటు పట్టణ కన్వీనర్ మేదర శంకర్, హరినాథ్ రెడ్డి,మాజీ సర్పంచ్ కేవీ రమణా రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రాజారెడ్డి, శ్రీనివాసులు, సాయి, లక్ష్మీ నారాయణ యాదవ్, సుమన్ రెడ్డి, జయచంద్ర రెడ్డి,అంజి, బాబు రెడ్డి, రానా ప్రతాప్ సింగ్, తో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తనపై నమోదైన ఎఫ్ ఐ ఆర్ ను కొట్టివేయాలని హైకోర్టును ఆశ్రయించిన ట్రైనీ ఐ పీ ఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి

హైదరాబాద్, జూలై 21(ప్రజా ముద్ర న్యూస్) : తనపై అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును రద్దు చేయాలని కోరుతూ ట్రైనీ ఐ పీ ఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డి తెలంగాణ ముగ్గురు సభ్యుల ధర్మాసనాన్ని/హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఆయన హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేయగా, దీనిపై న్యాయస్థానం రేపు విచారణ చేపట్టనుంది. ఇటీవల ఒక మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారిణి అత్తాపూర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో, ఉదయ్ కృష్ణారెడ్డి తనను లైంగికంగా వేధించాడని, ప్రైవేట్ వీడియోలు చూపిస్తూ బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడ్డాడని తీవ్ర ఆరోపణలు చేశారు. అంతేకాకుండా, గదిలోకి లాక్కెళ్లి ప్రవర్తించిన తీరుపై పోలీసులకు రాతపూర్వక ఫిర్యాదు అందించారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఆరోపణలను



ఉదయ్ కృష్ణారెడ్డి తీవ్రంగా ఖండించారు. సదరు మహిళే స్వయంగా తన గదిలోకి వచ్చిందని, తనపై వచ్చిన ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని పేర్కొన్నారు. దురుద్దేశపూర్వకంగానే తనపై ఈ కేసు నమోదు చేశారని, కాబట్టి ఆ ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని పిటిషన్‌లో కోరారు. ఈ సున్నితమైన వ్యవహారంలో రేపు హైకోర్టు చేపట్టబోయే విచారణ ప్రాధాన్యత సంతరించుకుంది.

# లక్షెట్టిపేటలో రైతు చైతన్య సదస్సు..

## రంగపేటలో బీఆర్ఎస్ కార్యకర్త ఇంట్లో భోజనం చేసిన కేటీఆర్

మంచిర్యాల జిల్లా, జూలై 21(ప్రజా ముద్ర న్యూస్) : లక్షెట్టిపేట మండలంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్ కేటీఆర్ పర్యటించారు. మండలంలోని అంకత్పల్లి గ్రామంలో ఉన్న వాసవి





ఫంక్షన్ హాల్లో నిర్వహించిన 'రైతు చైతన్య సదస్సు'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, సదస్సును ఉద్దేశించి ప్రసంగించారు. రైతు చైతన్య సదస్సు ముగిసిన అనంతరం కేటీఆర్ రంగపేట గ్రామానికి చేరుకున్నారు. గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త చిప్పకుర్తి నారాయణ నివాసానికి స్వయంగా వెళ్లిన కేటీఆర్, ఆయన కుటుంబ సభ్యులతో ముచ్చటించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నారాయణ ఇంట్లోనే పార్టీ ముఖ్య నాయకులతో కలిసి కేటీఆర్ మధ్యాహ్న భోజనం చేశారు. పార్టీ కోసం శ్రమిస్తున్న సాధారణ కార్యకర్త నివాసానికి స్వయంగా వచ్చి భోజనం చేయడంపై స్థానిక బీఆర్ఎస్ శ్రేణులు, నేతలు తీవ్ర ఆనందం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో కేటీఆర్‌తో పాటు పలువురు పార్టీ ముఖ్య నాయకులు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# చింతగూడలో ఘనంగా బంజారా 'సీతాల పండుగ'

మంచిర్యాల జిల్లా, జన్నారం, జూలై 21(ప్రజా ముద్ర న్యూస్) :చింతగూడ గ్రామంలో బంజారా సముదాయ ప్రజలు 'సీతాల పండుగ'ను మంగళవారం అత్యంత వైభవంగా, సాంప్రదాయ బద్ధంగా జరుపుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని, గ్రామం పడిపంటలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులంతా సాంప్రదాయ నూతన వస్త్రాలు ధరించి, వేడుకగా ఊరి పొలిమేరలకు చేరుకున్నారు. ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ సుతారి సుమలత వినయ్ హాజరయ్యారు. అక్కడ సీతాల దేవతకు నూతన వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు ఆచరించారు. అనంతరం దేవతకు యాటలను బలిచ్చి నైవేద్యాలుర్పించారు. పూజా కార్యక్రమాల అనంతరం గ్రామీణులంతా ఒక్కటై ఉత్సాహంగా సహపంక్తి భోజనాలు చేశారు. బంజారాల విశిష్ట సంస్కృతికి, గ్రామస్తుల ఐక్యతకు నిదర్శనంగా నిలిచిన ఈ వేడుకలో చింతగూడ గ్రామ ప్రజలు, బంజారా ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# అక్రమ కలప, ఇసుక మాఫియాపై తగ్గేదేలే!

## ఇంధనపల్లి ఎఫ్ ఆర్ ఓ లక్ష్మీనారాయణ తీవ్ర హెచ్చరిక

మంచిర్యాల జిల్లా, జన్నారం, జూలై 21(ప్రజా ముద్ర న్యూస్) :అక్రమ కలప రవాణా, నిబంధనలకు విరుద్ధంగా జరిగే ఇసుక మాఫియాపై ఇంధనపల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకృతి ప్రసాదించిన అడవులను ధ్వంసం చేసినా, అటవీ సరిహద్దుల నుండి చట్టవిరుద్ధంగా ఇసుకను తరలించినా ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. మండల పరిధిలోని అటవీ ప్రాంతాల్లో అక్రమ వ్యాపారాలకు పాల్పడే వారిపై విచారణ చేపట్టి, చట్టపరంగా ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తులకు విఘాతం కలిగించినా, అటవీ సంపదకు మరియు వన్యప్రాణులకు హాని తలపెట్టినా ఎంతటి వారైనా సరే ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తేల్చి చెప్పారు. అటవీ సంపదను కాపాడుకోవడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని, అక్రమ రవాణా లేదా ఆక్రమణలకు సంబంధించిన సమాచారం తెలిస్తే తక్షణమే అటవీ శాఖ అధికారులకు తెలియజేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు.




## వార్డులో పర్యటించిన మాజీ కౌన్సిలర్

తాడిపత్రి, : ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని 13వ వార్డులో మాజీ కౌన్సిలర్ ఎం. రంగనాథ్ రెడ్డి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోని అండర్ డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల పనితీరును పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని మాజీ వార్డ్ కౌన్సిలర్ ఎం. రంగనాథ్ రెడ్డి తెలిపారు.



# జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్‌ను కలిసిన తవిడబోయిన గిరిబాబు

హైదరాబాద్, రామాంతపూర్, జూలై 21(ప్రజా ముద్ర న్యూస్) :జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ను వారి నివాసంలో రామాంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్,



కంటెస్టెడ్ కార్పొరేటర్ తవిడబోయిన గిరిబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో బీసీ వర్గాల సంక్షేమం, బీసీలకు దక్కాల్సిన రాజ్యాంగ హక్కులు, మరియు స్థానిక ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వారు సుదీర్ఘంగా చర్చించారు. బీసీల హక్కుల సాధనకై జాజుల శ్రీనివాస్ గౌడ్ చేస్తోన్న పోరాటాలు అభినందనీయమని గిరిబాబు పేర్కొన్నారు. బీసీ సమాజ శ్రేయస్సు కోసం రాబోయే రోజుల్లో కలిసికట్టుగా ముందడుగు వేస్తామని తెలిపారు.

# రెండో రోజు కొనసాగిన దస్తావేజు లేఖరుల పెన్‌డౌన్

తాడిపత్రి, రిజిస్ట్రేషన్ శాఖ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పట్టణంలోని దస్తావేజు లేఖరులు మంగళవారం వరుసగా రెండో రోజు పెన్‌డౌన్ కార్యక్రమాన్ని కొనసాగించారు. రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన నిరసన శిబిరంలో లేఖరులు దీక్ష చేపట్టి ప్రభుత్వ నిర్ణయంపై తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఒక్క దస్తావేజు కూడా సిద్ధం చేయకుండా, ఒక్క పీడీఈ కూడా నమోదు చేయకుండా అన్ని దస్తావేజు లేఖరులు ఐక్యంగా పెన్‌డౌన్‌లో పాల్గొన్నారు. రిజిస్ట్రేషన్ శాఖను ప్రైవేటీకరించే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. దస్తావేజు లేఖరుల ఆందోళనకు తాడిపత్రి బార్ అసోసియేషన్ అధ్యక్షుడురమణారెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు వారికి సంఘీభావం ప్రకటించి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.ఎం.డి. అక్రమ్, కే. చంద్రశేఖర్ రావు, బి. అశోక్ కుమార్, పరమేశ్వర్ రెడ్డి, జి. రవికుమార్, సీఎండీ రఫీ, జనార్ధన్ తదితర దస్తావేజు లేఖరులు పాల్గొన్నారు.

# సీడ్ బాల్స్ వలన అటవీ సంపద అభివృద్ధి

పుట్టపర్తి, :సీట్ బాల్స్ చల్లడం వలన అటవీ ప్రాంతంలో వృక్ష సంపద పెరగడమే వాటి వలన అటవీ ప్రాంతంలో నివసించే జంతువులు పక్షులకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయని బుక్కపట్నం రేంజ్ అటవీ సిబ్బంది పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా అటవీ అధికారి చక్రపాణి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని ఆదేశాలు జారీ చేయడంతో ఇందులో భాగంగా అటవీ సిబ్బంది మంగళవారం పుట్టపర్తి మండల పరిధిలోని గంగిరెడ్డిపల్లి, కొండకమర్ల అటవీ ప్రాంతంలో సీడ్ బాల్స్ తయారీ , చల్లె కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రావి ,మర్రి , జువ్వి, తుమ్మ, నారేపి వంటి వివిధ రకాల విత్తనాలు సీడ్ బాల్స్ రూపంలో తయారుచేసి వాటిని అడవులలో చల్లారు. సీడ్ బాల్స్ రూపంలో విత్తనాలు తయారు చేసి చల్లడం ద్వారా అడవులలో వివిధ రకాల మొక్కలు పెరగడానికి అవకాశం ఉంటుందని, రాష్ట్రంలో అటవీ పచ్చదన విస్తీర్ణం 50 శాతం పెంచాలనే కార్యక్రమంలో ఈ సీడ్ బాల్స్ చల్లె కార్యక్రమం ఎంతగానో ఉపకరి స్తుందనీ తెలిపారు. అంతేకాక అడవి జంతువుల ఆవాసాలు పెరిగేందుకు ఉపయోగపడుతుందని వాటికి ఆహారం వీటి ద్వారా లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ చంద్రనాయక్, సి బి ఓ లు రామకృష్ణ ,గిరీష్, గంగిరెడ్డిపల్లి ప్రజలు పాల్గొన్నారు.

# దొరిగిల్లు రోడ్డు పై ఏర్పడిన గుంతలు

ముదిగుబ్బ, : మండల కేంద్రంలోని స్థానిక దొరిగిల్లు రోడ్డు పై గుంతలు ఏర్పడి చిన్నపాటి వర్షానికి నీరు నిలబడి వాహన దారులకు, పాదచారులకు ఇబ్బంది కలుగుతున్న విషయాన్ని గ్రహించిన డాక్టర్ ఇందుకూరు భాష మరియు ఇతర స్థానికులు గుంతల్లోని నీటిని తొలగించి మట్టి కంకరతో గుంతలను పూడ్చి చదును చేశారు. దీంతో రాకపోకలు సుగమం అవడం తో పలువురు శ్రమదానంలో పాల్గొన్న వారికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో హిమ తేజ రెడ్డి, డాక్టర్ శివ, రహీం, ఆవుల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి



పుట్టపర్తి,:శ్రీ సత్య సాయి జిల్లా గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా పంచాయతీ అధికారి సమతా కు మంగళవారం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రతినెల కార్మికులకు 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని, వేతనం 20వేలకు పెంచాలని, 132 ,142 జీవోలను అమలు చేయాలని, కార్మికులందరికీ గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, ఈపీఎఫ్, గ్రాడ్యుటి, పెన్షన్ అమలు చేయాలని, మరణించిన కార్మికుని కుటుంబంలో ఒక ఉద్యోగం ఇవ్వాలని, తదితర డిమాండ్లతో ఈనెల 30వ తేదీన కలెక్టరేట్ల ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తు న్నామని, పలు సమస్యల పైన జిల్లా కలెక్టర్ ఎన్నోసార్లు విన్నవించిన ఫలితం లేదని అందుకోసం ఈ నెల 30వ తేదీన నిరసన కార్యక్రమాన్ని చేపడుతు న్నామని దీనికి కార్మికులంతా మద్దతు తెలుపుతున్నారని దానికి మీరు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి పైపల్లి గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షుడు పెడపల్లి బాబా, తదితరులు పాల్గొన్నారు.

## వార్డులో పర్యటించిన మాజీ కౌన్సిలర్



తాడిపత్రి, : ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని 13వ వార్డులో మాజీ కౌన్సిలర్ ఎం. రంగనాథ్ రెడ్డి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోని అండర్ డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల పనితీరును పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని మాజీ వార్డ్ కౌన్సిలర్ ఎం. రంగనాథ్ రెడ్డి తెలిపారు.

## కోడిపల్లి పంచాయతీలో 'ఎస్ఐఆర్' విజయవంతం

లేపాక్షి,:శ్రీ సత్యసాయి జిల్లా లేపాక్షి మండలంలోని కోడిపల్లి పంచాయతీ పరిధిలోని పి. కొత్తపల్లి గ్రామం, 185వ పోలింగ్ కేంద్రం పరిధిలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ) మధు ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించారు. అర్హులైన ఓటర్ల వివరాలను సేకరించడం, మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన సమాచారాన్ని నమోదు చేయడం, డిజిటలీకరణ ప్రక్రియను వేగవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ ప్రవీణ్, బూత్ స్థాయి ప్రతినిధి (బీఎల్ఏ) కె. నాగరాజు, మాజీ సర్పంచ్ పి. జయకృష్ణారెడ్డి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొని ఓటర్ల వివరాల సేకరణలో సహకరించారు. ఓటరు జాబితా ఖచ్చితత్వం కోసం ప్రతి ఇంటిని సందర్శిస్తూ అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నమోదు చేయాలని, ప్రజలు కూడా ఎన్నికల సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని ఈ సందర్భంగా కోరారు.



# ఉపాధ్యాయుడి ముసుగులో రాజకీయాలు..

### నిర్మల్ జిల్లాలో ఉపాధ్యాయుడి ఆగడాలు!
### కుల సంఘం పేరుతో పాఠశాలకు డుమ్మా
### వసూళ్లు, సెటిల్మెంట్లు చేస్తూ బెదిరింపులు..
### విధుల నుంచి తొలగించాలని స్థానికుల డిమాండ్




**నిర్మల్ జిల్లా, జూలై 21(ప్రజా ముద్ర న్యూస్) :** విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయ వృత్తికే సదరు వ్యక్తి కలంకం తెస్తున్నాడు. ఉపాధ్యాయుడి ముసుగులో రాజకీయ నాయకుడిగా చలామణి అవుతూ, కుల సంఘం నాయకుడి పేరుతో బడులకు నిరంతరం డుమ్మా కొడుతున్న ఘటన నిర్మల్ జిల్లాలో తీవ్ర కలకలం రేపుతోంది.

పాఠశాలకు గైర్హాజరు – విద్యార్థుల స్పష్టత

సదరు ఉపాధ్యాయుడు నెలలో పది రోజులు కూడా పాఠశాలకు హాజరు కావడం లేదని స్వయంగా విద్యార్థులే స్పష్టం చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తును పక్కన పెట్టి, తన స్వలాభం కోసం నిరంతరం విధులకు గైర్హాజరవుతున్నాడని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

బెదిరింపులు.. వసూళ్ల పర్వం, సెటిల్మెంట్లు

కేవలం పాఠశాలకు డుమ్మా కొట్టడమే కాకుండా, తన ఉనికిని కాపాడుకోవడానికి తోటి ఉపాధ్యాయులను బెదిరిస్తూ వసూళ్ల పర్వానికి తెరలేపినట్లు తెలుస్తోంది. సమాజంలో ఇష్టానుసారంగా సెటిల్మెంట్లు చేస్తూ దందాలు సాగిస్తున్నాడని స్థానికులు మండిపడుతున్నారు.

ఫిర్యాదులు ఉన్నా పట్టించుకోని ఉన్నతాధికారులు

ఈ ఉపాధ్యాయుడి ఆగడాలపై, అక్రమాలపై ఇప్పటికే అనేకసార్లు ఉన్నతాధికారులకు కంప్లైంట్లు వెళ్లినప్పటికీ, పై అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల ఉదాసీనత వల్లే అతడి ఆగడాలు మితిమీరిపోతున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

వెంటనే విధుల నుంచి తొలగించాలి

పాఠశాల వాతావరణాన్ని భ్రష్టు పట్టిస్తూ, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న సదరు ఉపాధ్యాయుడిని వెంటనే విధుల నుంచి తొలగించాలని, అతడిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం..

### ప్రజలు దాన్ని గుర్తించాలి
### నామాలలో సి.సి రోడ్లు ప్రారంభోత్సవం
### సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత
### గ్రామంలో ఎమ్మెల్యే సునీతకు ఘన స్వాగతం
### రెండేళ్లలో రూ.100 కోట్ల ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులతో రోడ్లు వేశాం
### నేడు తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ. 15 వేలు అందజేస్తు న్నామన్న సునీత

చెన్నేకొత్తపల్లి, :ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని.. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి వచ్చే స్థానిక సంస్థల్లో ప్రజలు ఓట్లు వేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. చెన్నేకొత్తపల్లి మండలం ప్యాదిండి పంచాయితీ నామాల గ్రామంలో రూ.50లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఆమె ప్రారంభించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు గ్రామస్థులు, టీడీపీ నాయకులు భారీ స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ప్రదర్శనగా వెళ్లి నూతన రోడ్లను ప్రారంభించారు. మార్గమధ్యలో గ్రామస్థులు పూలవర్షం కురిపిస్తూ అభిమానం చాటుకున్నారు. గ్రామస్థులు ఎమ్మెల్యే సునీతకు కొన్ని విజ్ఞప్తులు చేశారు. అంగన్వాడీ పాఠశాలకు ఒక నూతన భవనం, గొల్లవాండ్లపల్లి గ్రామంలో రోడ్డు, ప్యాదిండిలో సచివాలయం కావాలని కోరారు. వీటిపై ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో సుమారు 100కోట్ల ఎన్ఆర్ఈజీఎస్, ఎంపీ నిధులు, జిల్లా పరిషత్ నిధులతో సిసి, బిటి రోడ్లు వేశామన్నారు. చెన్నేకొత్తపల్లిమండలంలో సుమారు 25 కోట్లతో రోడ్లు వేసినట్టు తెలిపారు. ప్యాదిండి పంచాయితీలో 1.50 కోట్లతో రోడ్లు వేశామన్నారు. నామాల గ్రామంలో 75 లక్షలతో సిసి రోడ్లు వేయడంతో పాటు గ్రామంలో అన్ని సౌకర్యాలుకల్పించామన్నారు. ఇంకా కొన్ని గ్రామాల్లో రోడ్లు, బ్రిడ్జిలు, సచివాలయాలు ఇతర వాటిని అడిగారని... త్వరలోనే వాటిని కూడా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రాధాన్యత వారీగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. గత ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక విధ్వంసం కారణంగా అన్ని పనులు ఒకేసారిచేయలేకపోతున్నామని.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో అనుభవంతో వాటన్నింటిని చక్కదిద్దుతూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నార న్నారు. మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు బుధవారం రోజు తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి 15వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. గతంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలకు పిల్లలకు తల్లికి వందనం అందేది కాదన్నారు. తక్కువ వేతనాలు ఉన్నవారికి ఇలాంటి పథకం అందకపోతేనష్టపోతారన్న ఉద్దేశంతో తాను కూడా అసెంబ్లీలో దీని గురించి మాట్లాడానన్నారు. ఈ ఏడాది నుంచి అంగన్వాడీ సిబ్బందికి కూడా తల్లికి వందనం అందుతుంద న్నారు. ఈ ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రతి ఒక్కరు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామస్తులంతా ఐక్యంగా ఉండి ఒక మంచి వ్యక్తిని ఎన్నుకోవాలని సూచించారు. రెండేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను, గత ఐదేళ్లలో జరిగిన వాటిని ప్రజలే గమనించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.





## ఘనంగా 18 వ ధరణి ఫార్మింగ్ అండ్ మార్కెటింగ్ మ్యూచువల్లి ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ వార్షిక మహాసభ



చెన్నేకొత్తపల్లి, : మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లి లో మంగళవారం ధరణీ ఫార్మింగ్ కో ఆపరేటివ్ సొసైటీ యొక్క వార్షిక మహాసభ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి టింబాక్టు కలెక్టివ్ చైర్పర్సన్ బబ్లు గంగూలీ, సెక్రటరీ మేరీ వట్టమట్టం, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుకన్య, ఆర్గానిక్ ప్రోగ్రామ్ మేనేజర్ మహేష్, ఎంటర్ప్రైజెస్ మేనేజర్ మరియు ధరణి సీఈఓ రమేష్ కుమార్, అలాగే టింబాక్టు కలెక్టివ్‌కు చెందిన ఇతర మేనేజర్లు, పాలకవర్గ సభ్యులు, రైతు ప్రతినిధులు పాల్గొన్నారు. కోలాటం ప్రదర్శనతో ప్రారంభమైన మహాసభలో వార్షిక నివేదిక, సభ్యత్వ విస్తరణ, పంట ప్రణాళిక, మహిళా రైతుల సాధికారత, సేంద్రియ వ్యవసాయ అభివృద్ధి, ధరణి భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా బబ్లు గంగూలీ మాట్లాడుతూ మహిళా రైతుల నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తూ ధరణిని రైతులకు ఆదర్శ సహకార సంస్థగా తీర్చిదిద్దేందుకు టింబాక్టు కలెక్టివ్ నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు. సుకన్య మాట్లాడుతూ వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కొంటూ సేంద్రియ వ్యవసాయం, సామూహిక మార్కెటింగ్, మహి నీళల ఆర్థిక సాధికారతకు ధరణి చేస్తున్న కృషి ప్రశంసనీయమని, రైతుల ఆదాయం పెంపు కోసం మరింత సమగ్రంగా పనిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమం లో రైతులు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంస్థాగత బలోపేతమే బీజేపీ విజయాలకు మూలం

## సిద్ధాంతం.. సేవ.. సంస్థాగత బలం..

## ఇవే బీజేపీ విజయ రహస్యాలు

## ప్రతి కార్యకర్త ప్రజాసేవే లక్ష్యంగా పనిచేయాలి

## మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం, :భారతీయ జనతా పార్టీని దేశంలోనే అతిపెద్ద రాజకీయ శక్తిగా నిలబెట్టింది కార్యకర్తల త్యాగం, క్రమశిక్షణ, సిద్ధాంత నిబద్ధతేనని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖా మంత్రి ధర్మవరం శాసన సభ్యులు సత్యకుమార్ యాదవ్ అన్నారు. ధర్మవరం నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలతో ఎన్డీఏ కార్యాలయంలో నిర్వహించిన ధర్మవరం అసెంబ్లీ సంస్థాగత సమావేశంలో ఆయన పాల్గొని పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రజాసేవ, భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ సాధారణ రాజకీయ పార్టీ కాదని, దేశసేవ, జాతీయత, అంత్యోదయ సిద్ధాంతాలపై నిర్మితమైన మహోన్నత సంస్థ అని అన్నారు. సమాజంలోని చివరి వ్యక్తికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించాలన్నదే బీజేపీ లక్ష్యమని, ప్రతి కార్యకర్త అదే స్ఫూర్తితో ప్రజల్లో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న “మన్ కీ బాత్” కార్యక్రమం దేశ ప్రజలతో ప్రత్యక్ష అనుబంధాన్ని పెంపొందించిన వినూత్న కార్యక్రమమని మంత్రి పేర్కొన్నారు. రైతులు, యువత, మహిళలు, శాస్త్రవేత్తలు, సామాజిక సేవకులు సాధించిన విజయాలను దేశానికి పరిచయం చేస్తూ ప్రతి భారతీయుడిలో స్ఫూర్తిని నింపుతున్న కార్య క్రమమిదని, ప్రధానమంత్రి తనను తాను “ప్రధాన సేవకుడు”గా భావిస్తూ దేశసేవకు అంకి తమయ్యారని కొనియాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీగా బీజేపీ ఎదగడం వెనుక కోట్లాది మంది కార్యకర్తల నిస్వార్థ సేవ, త్యాగం, క్రమశిక్షణ ఉన్నాయని మంత్రి తెలిపారు. భారతీయ జనసంఘ్ నుంచి ప్రారంభమైన సిద్ధాంత ప్రస్థానం నేడు దేశ ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న మహా ఉద్యమంగా రూపుదిద్దుకుందని, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ్ వంటి మహనీయుల త్యాగాలు పార్టీకి బలమైన పునాదిగా నిలిచాయని గుర్తు చేశారు. పార్టీ బలోపేతానికి బూత్ కమిటీలు, శక్తికేంద్రాలు, మండల కమిటీలు, మోర్చాలు సమర్థంగా పనిచేయాలని, పదవి అనేది గౌరవం మాత్రమే కాకుండా ప్రజల పట్ల బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త తన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించి నప్పుడే సంస్థాగతంగా పార్టీ మరింత బలపడుతుందని వివరించారు. మహిళా మోర్చా, యువ మోర్చా, కిసాన్ మోర్చా, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మోర్చాలతో పాటు అన్ని అనుబంధ విభాగాలను గ్రామ స్థాయి వరకు బలోపేతం చేయాలని, సీనియర్ కార్యకర్తలను గౌరవిస్తూ వారి అనుభవాన్ని కొత్త తరానికి అందించాలని సూచించారు.సమాజంలో ప్రభావం కలిగిన వ్యక్తులతో సత్సంబం ధాలు పెంపొందించి పార్టీ విస్తరణకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ప్రజల సమస్యలను ఓర్పుతో విని, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేం దుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చాలని మంత్రి సూచించారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలోనూ అప్రమత్తంగా వ్యవ హరించాలని, ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. అలాగే పార్టీ కార్యక్రమాలను, ప్రజాసేవా కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతి కార్యకర్త “సరల్ పోర్టల్” లో నమోదు చేసుకుని పార్టీ కార్యక్రమాలను నిరంతరం అప్‌డేట్ చేయాలని సూచించారు. టెక్నాలజీని సమర్థంగా వినియోగించుకుంటూ కేంద్ర నాయకత్వం దృష్టికి పార్టీ కార్యకలాపాలు చేరేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం అనంతరం బీజేపీలో భారీ చేరికలు చోటుచేసుకున్నాయి. ధర్మవరం పట్టణం 1వ వార్డు నుంచి వేటూరి చిన్న పోతులయ్య మరియు ఆయన మిత్రబృందం, అలాగే 39వ వార్డు నుంచి వేటూరి వేణుమాధవ్, వేటూరి హక్కులప్ప వారి ఆధ్వర్యంలో దాదాపు 150 మందికి పైగా నాయకులు, యువకులు, కార్యకర్తలు రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. వారికి మంత్రి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం, కేంద్ర ప్రభుత్వ ప్రజాహిత పాలన, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పెద్ద ఎత్తున ప్రజలు స్వచ్ఛందంగా బీజేపీలో చేరడం పార్టీపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. కొత్తగా పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ ప్రజాసేవ లక్ష్యంగా పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లాలని, ధర్మవరం నియోజకవర్గంలో బీజేపీని మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్ జిల్లా ఇంచార్జ్ కునిగిరి నీలకంఠ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిసె దేవానంద్, రాష్ట్ర కార్యదర్శి సంధిరెడ్డి శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు సాకే ఓబులేసు, అమర దేవేంద్ర, ధర్మవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ చైర్ పర్సన్ అంబటి అరుణ శ్రీ, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదినారాయణ యాదవ్, జెడ్పిటిసి సభ్యురాలు కోటి సుధా, బిజెపి సీనియర్ నాయకులు అంబటి సతీష్, పట్టణ, మండలాల అధ్యక్షులు జింక చంద్రశేఖర్, గొట్లూరు చంద్ర, దేవర రామ్మోహన్, ఆకులేటి భాస్కర్, అంజన్ రెడ్డి, శక్తికేంద్ర ఇన్‌చార్జీలు, బూత్ అధ్యక్షులు, సీనియర్ కార్యకర్తలు, యువ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





# జీవో 396 వెంటనే రద్దు చేయాలి

## సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల

## ఎదుట డాక్యుమెంట్ రైటర్ల ఆందోళన

హిందూపురం: రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన జీవో నెం.396ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల ఎదుట డాక్యుమెంట్ రైటర్లు సోమవారం నుంచి నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ మేరకు హిందూపురంసబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట డాక్యుమెంట్ రైటర్లు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,జీవో 396 వల్ల రిజిస్ట్రేషన్ వ్యవస్థలో అనవసరమైన మార్పులు చోటుచేసుకుని ప్రజలకు, డాక్యుమెంట్ రైటర్లకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు.ఈ జీవో కారణంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ సంక్లిష్టంగా మారడంతో పాటు తమ ఉపాధిపై కూడా తీవ్ర ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.జూలై 20 నుంచి జూలై 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల ఎదుట దశలవారీగా నిరసన కార్యక్రమాలు కొనసాగనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం తమ డిమాండ్లను వెంటనే పరిగణనలోకి తీసుకుని జీవో 396ను రద్దు చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



ఈ నిరసన కార్యక్రమంలో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని డాక్యుమెంట్ రైటర్లు,డీటీపీ ఆపరేటర్లు, మీ సేవా కేంద్రాల నిర్వాహకులు,రిజిస్ట్రేషన్ సేవలకు సంబంధించిన పలువురు సిబ్బంది పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమం లో డాక్యుమెంట్ రైటర్ అధ్యక్షులు హరీష్,గౌరవ అధ్యక్షులు జయరాం,రామ్ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్లు అతావుల్లా, డీసీ,లక్ష్మీనారాయణ, సెక్రటరీలు జిలాన్ బాలాజీ, మహమ్మద్, హనుమంత రెడ్డి, రఫీక్,మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీఈవోల ధర్నాకు వ్యవసాయ సిబ్బంది మద్దతు

ముదిగుబ్బ, : రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఎంపీఈఓల సహాయ నిరాకరణ ధర్నాలకు సంబంధిత జిల్లాల వ్యవసాయ అధికార యంత్రాంగం మద్దతు పలుకుతోంది. అందులో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాలో ముదిగుబ్బ మండల ఎంపీఈవోల కు వ్యవసాయ శాఖ సిబ్బంది కూడా మద్దతు పలికారు. పనికి తగ్గ వేతనం అందించి ఆదుకోవాలని రెగ్యులరైజ్ మరియు హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ వంటి సదుపాయాలను అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



# ఒక ఎస్ఎంఎస్ తో సర్ ఓటర్ వివరాలు తెలుసుకోగలం

## ముదిగుబ్బ మండల తహసిల్దార్ మహేశ్వర్ రెడ్డి



ముదిగుబ్బ,: ముదిగుబ్బ మండల వ్యాప్తంగా ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ (సర్) ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో తమ వివరాలు మరియు నమోదును తెలుసుకు నేందుకు ఒక్క ఎస్ఎంఎస్ చాలని ముదిగుబ్బ మండలం తహసిల్దార్ మహేశ్వర్ రెడ్డి తెలిపారు. తమ మొబైల్ లో ఈసీఐ అని టైప్ చేసి స్పేస్ ఇచ్చి తమ ఎపిక్ నెంబర్ నమోదు చేసి 1950 కి ఎస్ఎంఎస్ చేస్తే సంబంధిత ఓటరు వివరాలు తెలుసు కోవచ్చని అన్నారు. ఒకవేళ ఎస్ఎంఎస్ లో వివరాలు రాకపోతే సంబంధిత బి ఎల్ వో ను తక్షణమే కలిసి నమోదు ప్రక్రియను పునః పరిశీలించుకోగలరని తెలిపారు.

# విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో కొడవండ్లపల్లి లో పూరిగుడిసె దగ్ధం

## భారీ ఆర్థిక నష్టం



ముదిగుబ్బ, :ముదిగుబ్బ మండలం లోని కొడవండ్లపల్లి మజరాలోని చిత్రవారిపల్లి గ్రామంలో మంగళవారం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా పూరి గుడిసె కి మంటలు అంటుకుని పూర్తిగా దగ్ధమైంది. గ్రామానికి చెందిన పూజారి రాజు (35), రామకృష్ణ కుమారుడు, తన కుటుంబంతో కలిసి నివాసముంటున్న గుడిసె లో ఉదయం సుమారు 10.30 గంటల సమయం లో ఒక్కసారిగా విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ సంభవించడంతో మంటలు చెలరేగాయి. దీంతో ఇంట్లో లో ఉన్న బట్టలు, ఐదు మూటల బియ్యం, గృహోపక రణాలు, రూ.40 వేల నగదు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి.ప్రమాద సమయంలో కుటుంబ సభ్యులు బయట ఉండటంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే బాధిత కుటుంబానికి భారీ ఆస్తినష్టం వాటిల్లింది. ఘటనకు సంబంధించిన సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియ జేసినట్లు గ్రామస్థులు తెలిపారు.

# దొరిగిల్లు ఎస్సీ కాలనీ రోడ్డుకు అడ్డుగా ఉన్న కంపచెట్ల తొలగింపు

ముదిగుబ్బ, : ముదిగుబ్బ మండలం దొరికిల్లు గ్రామంలోని ఎస్సీ కాలనీలో సిసి రోడ్డుకు ఇరువైపులా అడ్డు గా ఉన్న కంపచెట్లను తొలగించాల్సిందిగా ఎస్సీ సెల్ నాయకుడు నరసింహ ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ దృష్టికి చేరావేయగా పంచాయతీ కార్యదర్శికి తక్షణమే స్పందించాలని పరిటాల శ్రీరామ్ ఆదేశాలు జారీ చేయడంతో మంగళవారం మంగళవారం జెసిబి తో కంపచెట్లు తొలగించారు.



# ముదిగుబ్బ సమీపంలో టమోటా లారీ బోల్తా

### డ్రైవర్ క్లీనర్ లకు గాయాలు



ముదిగుబ్బ,: ముదిగుబ్బ మండల కేంద్రానికి సమీపంలో గల బిఎస్ఎన్ఎల్ టవర్ దగ్గర జాతీయ రహదారిపై టమోటా లోడుతో వెళుతున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాదంలో లారీ డ్రైవర్ మరియు క్లీనర్ కి స్వల్ప గాయాలయ్యాయి. స్థానిక సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న ముదిగుబ్బ పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు. ప్రమాద ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి రూ.20 వేల జరిమానా

గోరంట్ల, :గోరంట్ల మండలంలో మద్యం సేవించి వాహనాలు నడుపు తున్న ఇద్దరిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి,పెనుకొండ కోర్టులో హాజరు పరచగా ఇద్దరికి జడ్జి రూ. 20 వేల జరిమానా విధించినట్లు సీఐ బోయ శేఖర్ తెలిపారు, ఈ సందర్భంగా ఒడిసి మండలం లోని పగడాల వారి పల్లి కి చెందిన బండి అనిల్ కుమార్ తో పాటు పుట్టపర్తి కి చెందిన సాయి కుమార్ నాయక్ లు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి రూ 10 వేల చొప్పున జరిమానా విధించడం తో పాటు హిందూపురం ఆర్ టి ఓ డ్రైవింగ్ లైసెన్స్ లను 3 నెలల పాటు సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

# మంత్రి సవితమ్మ ఆదేశాల తో గుంతపల్లిలో త్రాగునీటి సమస్య పరిష్కారం

గోరంట్ల, :రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల మండలం పుట్టగుండ్లపల్లి గ్రామపంచాయతీ లో గల గుంతపల్లి గ్రామంలో త్రాగునీటి కొరత గత 4 రోజుల నుంచి గ్రామ ప్రజలు త్రాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు,ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకు వెళ్లిన వెంటనే తక్షణం బోరును మరమ్మత్తులు చేయించి గుంతపల్లి గ్రామంలో తాగునీటి సమస్యను తక్షణం పరిష్కారం చేశారు, గ్రామ ప్రజలు సవితమ్మకి కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నాయకులు, గొల్ల మహేష్, జయశంకర్ రెడ్డి, గొల్లశంకర, భాస్కర ,వెంకటేష్ , మంగళ చంద్రశేఖర్, బలిజ రామచంద్ర, శంకరప్ప , చెరువు రామిరెడ్డి,సుధాకర, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి సవితమ్మను మర్యాదపూర్వకంగా కలిసిన విజిలెన్స్ ఎస్పీ

పెనుకొండ, :పెనుకొండ క్యాంపు కార్యాలయంలో బీసీ సంక్షేమ, చేనేత డ జౌళి శాఖల మంత్రి సవితమ్మ ని ఉమ్మడి అనంతపురం జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం ఎస్పీ స్నేహిత మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాఖకు సంబంధించిన పలు అంశాలపై పరస్పరం చర్చించడం తో పాటు, శుభాకాంక్షలు తెలియ జేశారు.



# పంచాయతీ కార్యదర్శి సంజయ్ నాయక్ సేవలు అభినందనీయం

గోరంట్ల, గ్రామ పంచాయతీ కార్యదర్శి గా సంజయ్ కుమార్ నాయక్ సేవలు అభినందనీయమని ఎంపిడిఓ కమలాబాయి మరియు టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి కొనియాడారు, పదోన్నతిపై మండలం లోని పులేరు గ్రామ పంచాయతీ కార్యదర్శి గా బదిలీ కావడం తో మంగళ వారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు, కార్యక్రమం లో భాగంగా ఆయన చేసిన సేవలు కొనియాడారు,అనంతరం పూల మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు, ఈ యూ కార్యదర్శి గురుస్వామి, జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్,గోరంట్ల టౌన్ కమిటీ సభ్యులు నాగేనాయక్, గిరిధర్ గౌడ్, బీరేవేణు గోపాల్ రాయల్,కూరమాల జయరాం, షేక్ అజ్మతుల్లా, పాల సముద్రం సింగల్ విండో అధ్యక్షులు బెల్లలచెరువు చంద్ర, చింతారామచంద్రా రెడ్డి,పంచాయతీ సిబ్బంది సచివాలయం సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని అభినందనలు తెలిపారు.





# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

### సీడ్ బాల్స్ కార్యక్రమం ప్రారంభం

### ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వెంకటరమణ

తాడిమర్రి, :మన రాష్ట్ర ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆంధ్ర రాష్ట్రం అటవీ ప్రాంతం 33 శాతం నుండి 50 శాతం పచ్చదనం పెంపొందించా లని అటవీ శాఖ తరపు నుండి చేపట్టినటువంటి సీడ్ బాల్స్ చల్లు కార్యక్రమ మును మంగళవారం దాడితోట ఫారెస్ట్ బీట్ ఆఫీసరు వెంకటరమణ అటవీశాఖ సిబ్బంది తయారుచేసిన సీడ్ బాల్స్ ను మరియు భద్రపరిచిన విధానాన్ని రవాణా చేయు విధానాన్ని ప్రారంభించారు, స్థానిక ఎంపీడీవో వెంకట రంగారావు పరిశీలించి అనంతరం సీడ్ బాల్స్ చళ్ళ అటవీ ప్రాంతమునకు కునుకుంట్ల సచివాలయం సిబ్బంది,రామాపురం గ్రామస్తులు మరియు ఫీల్డ్అసిస్టెంట్లు అటవీ ప్రాంతానికి చేరుకొని అక్కడ అటవీ శాఖ వారు చేపట్టినటువంటి సీడ్ బాల్స్ చళ్ళు కార్యక్రమం ప్రారంభించి సీడ్ బాల్స్ తయారు చేయు విధానం వాటి యొక్క ఉపయోగాలును అనుభవాలను ప్రజలకు, సచివాలయం,అటవీ శాఖ, ఫీల్డ్ అసిస్టెంట్ సిబ్బందికి అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమము లో మనమందరం బాగా స్వాములమే అని తెలియ జేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించిన శ్రీ సత్య సాయి జిల్లా అటవీశాఖ అధికారి టి.చక్రపాణి కి తాడిమర్రి మండలం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపరిచారు.



# గోరంట్ల ప్లైవుడ్, హార్డ్ వేర్స్ అసోసియేషన్ ఎంపిక

గోరంట్ల్ల; ప్లైవుడ్ ఉహార్డ్ వేర్స్ షాపుల యాజ మాన్యం అందరు సమావేశమై అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గా పాటూరి శంకర్ రెడ్డి, గౌరవ ఉపా అధ్యక్షులుగా షర్ఫుద్దీన్, మండల అసోసియేషన్ అధ్యక్షులుగా రఘు నాథరెడ్డి, ఉపాధ్యక్షులుగా అక్బర్, సెక్రటరీ గా సయ్యద్ జహీర్, జాయింట్ సెక్రెటరీ గా కిరణ్ ప్రతాప్, ట్రెజరర్ గా మొహమ్మద్ యూనిస్, ఈసీ మెంబెర్స్ గా ఫరూక్, ఇక్బాల్, బాబాఖాన్, సోమ శేకర్, మునాఫ్ తదితరులు ను ఎన్నుకొన్నారు, కొత్త గా ఎన్నుకోబడ్డ నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియ జేసారు. భవిష్యత్తులో జరిగే కార్యక్రమాలు ఐకమత్యముగా నిర్వహించాలని ఏకగ్రీవంగా నిర్వ హించాలని తీర్మానం చేశారు.





# వారంలో లోపాలు సరిదిద్దాలి

### రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

అనంతపురం, :-జిల్లా సర్వజన ఆస్పత్రిలో బయో మెడికల్ వేస్ట్ డిస్పోజల్, శానిటేషన్ లో నెలకొన్న లోపాలను వారం రోజుల్లోపు సవరించుకోవాలని ఆం.ప్ర రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిజిహెచ్ ఆస్పత్రిలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తో కలిపి రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్వచ్ఛంద్ర కార్పొరేషన్ డైరెక్టర్లు భవాని రవికుమార్, పర్వీన్ బాను, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.మల్లేశ్వరి, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జునరెడ్డి, డిపిఓ నాగరాజునాయుడు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిజిహెచ్ లో బయో మెడికల్ వేస్ట్ డిస్పోజల్ నిర్వహణ, శానిటేషన్ విషయంపై సూపరింటెండెంట్, హెచ్వోడీలు, ఆసుపత్రి సిబ్బంది, ఏజెన్సీలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకుని దిశా నిర్దేశం చేస్తూ పలు ఆదేశాలు జారీ చేశారు, ఈ సందర్భంగా రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ జిజిహెచ్ లో బయో మెడికల్ వేస్ట్ డిస్పోజల్ నిర్వహణలో నెలకొన్న ఆందోళనకర విషయాలు, వాస్తవ పరిస్థితులు తెలుసుకునేందుకు ఇక్కడికి వచ్చామన్నారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛంధ్ర కార్యక్రమంను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ప్రతినెల మూడవ శనివారం నిర్వహిస్తున్నారని, ఇందులో దేశంలోనే రాష్ట్రాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామన్నారు. ప్రజల మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు జరగాలని, అన్ని శాఖల్లోనూ స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు ఖచ్చితంగా చేయాలన్నారు. సోషల్ మీడియా ద్వారా మా దృష్టికి వచ్చిన లోపాల విషయమై పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ద్వారా నివేదికను తీసుకోవడం జరిగిందని, బయో మెడికల్ వేస్ట్ సెగ్రిగేషన్ సరిగా జరగడం లేదని, 4 కలర్స్ బిన్స్ ఏర్పాటు చేయడం లేదని, ఇతర ఆర్గానిక్, డ్రైవేస్ట్ కు సరైన స్టోరేజ్ ఫెసిలిటీ లేదని, సర్వవలెన్సు సరిగా లేదని, బయో హజార్డ్ సైనేజస్ లేదని, ఇలా అన్ని రకాల లోపాలకు సంబంధించి ఒక నివేదిక ద్వారా బయటపడిందన్నారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు, ఆర్ఎంఓ హేమలత, ఆయా విభాగాల హెచ్ఓడీలు, డా.ఆత్మరామ్, డా.భీమసేనచారి, డా.రాజేష్, సుభాష్ చంద్రబోస్, ఏజెన్సీల నిర్వాహకులు అశోక్, హరిప్రసాద్, ఆస్పత్రి డాక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed And Published Owned By K. Naresh Kumar, Flat No: 309/2, Krishna Plaza, Khairatabad, Hyderabad-50004. TELANGANA STATE, Website: www. prajamudra.Com, Email:mudranewstelugu@gmail.com, cell: 9573800809